# విశాల భారతి

17-07-2026

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 193


## బోనమెత్తిన గోల్కొండ

### గోల్కొండ బోనాలను మంత్రులు ఘనంగా ప్రారంభించారు



- ఆలయ కమిటీకి రూ. 11 లక్షలు అందించారు
- చిన్న దేవాలయాలకు కూడా నిధులు ఇస్తున్నట్లు వెల్లడి
- వర్షా లు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష
- భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి
- సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వ కట్టుబాటు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆషాఢ బోనాల ఉత్సవాల ప్రారంభోత్సవం హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా జరిగింది. లంగర్‌హౌజ్ చౌరస్తా వేదికగా జరిగిన ఈ అద్భుతమైన కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. ఉత్సవ వేదిక వద్దకు చేరుకున్న మంత్రికి అర్చకులు వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. డప్పుల మోతలతోపాటు పోతురాజుల విన్యాసాలు పండుగ శోభను రెట్టింపు చేశాయి. సాంస్కృతిక కళాకారుల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో అలరించాయి. శివసత్తుల పూనకాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపించాయి. మంత్రి సురేఖ అమ్మవారికి తొలి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కళాకారుల కోరిక మేరకు ఆమె ఈరగోల చేతబూని వారిని ఉత్సాహపరిచారు. ఈ వేడుక తెలంగాణ సాంస్కృతిక వైభవానికి నిలువుటద్దంగా నిలిచింది. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఆషాఢ బోనాల ఉత్సవాల కోసం సాంస్కృతిక శాఖ రూపొందించిన ప్రత్యేక బుక్‌లెట్‌ను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ సంయుక్తంగా ఆవిష్కరించారు. జగదాంబిక ఆలయ కమిటీకి ప్రభుత్వం తరపున పదకొండు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను, మిగతా 2లో..

## అంధకారంలో తెలంగాణ



- రాష్ట్రవ్యాప్తంగా కరెంట్ కోతలు, రైతుల ఆందోళనలు
- నిల్వలు లేక విద్యుత్ ఉత్పత్తిలో ఇబ్బందులు
- 60శాతం ప్లాంట్లు మూతపడి సగానికి పడిపోయిన ఉత్పత్తి
- 24 గంటల విద్యుత్ హామీ నెరవేర్చకపోవడం
- అధిక ధరకు కరెంటు కొంటూ ప్రజలపై భారం

03

## అటకెక్కిన ప్రజా సమస్యలు!



- డీఆర్‌సీ సమావేశాలు సక్రమంగా నిర్వహించడం లేదు
- ఇన్‌చార్జి మంత్రులు జిల్లాలను పట్టించుకోవడం లేదు
- అధికారుల మధ్య కోఆర్డినేషన్ లేక పనులు పెండింగ్‌లో ఉన్నాయి
- సమావేశాలు మొక్కుబడిగా సాగుతున్నాయి
- సంక్షేమ పథకాలు, పరిష్కారాలు నెమ్మదించాయి
- సీఎం ఆదేశాలను కూడా మంత్రులు అమలు చేయడం లేదు

03

## టీజీ20 విజేతలతో సీఎం రేవంత్ రెడ్డి

- గ్రామీణ క్రీడాకారులకు టీజీ20 మంచి అవకాశం
- ప్రత్యేక క్రీడా పాలసీ ద్వారా భారీ నగదు బహుమతులు, ప్రభుత్వ ఉద్యోగాలు
- గచ్చిబౌలి స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయికి మారుస్తాం
- క్రీడల కోసం ప్రత్యేక స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు
- సిరాజ్, నిఖత్ జరీన్ వంటి వారికి ఉద్యోగాలిచ్చాం
- రాష్ట్ర ఆటగాళ్లు టీమ్ ఇండియాలో ఆడాలని ఆశిస్తున్నాం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ గడ్డపై క్రీడా వికాసానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రికెటర్లను వెలికితీసి అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టే లక్ష్యంతో టీజీ20 లీగ్‌ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ఈ లీగ్ తొలి సీజన్‌లో హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జట్టు అద్భుతమైన ప్రదర్శనతో విజేతగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది.

మిగతా 3లో..




## కాళేశ్వరంతోనే... దెబ్బకు దెబ్బ!

> తెలంగాణ రాజకీయాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు ఒక విచిత్రమైన మలుపు తిరిగింది. ఒకప్పుడు కేసీఆర్ సర్కారుకు భారీగా పేరు తెచ్చిపెట్టిన ఇదే ప్రాజెక్టు, ఆ తర్వాత కాలంలోనే ఆ పార్టీ ఓటమికి పునాదిగా మారింది. గత ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టులో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్న ఆరోపణలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఈ అంశంపై జ్యుడీషియల్ కమిషన్ వేసి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. కేటీఆర్, హరీష్ రావు వంటి నేతలు ఎన్ని వివరణలు ఇచ్చినా ప్రజల్లో పెద్దగా నమ్మకం కలగలేదు. కాంగ్రెస్ నేతలు నిత్యం ఈ అవినీతిపైనే చర్చలు సాగించడంతో అధికార పార్టీకి అప్పట్లో మంచి మైలేజ్ లభించింది. కానీ రాజకీయంగా వేగంగా మారిన పరిస్థితులు ఇప్పుడు ఊహించని మలుపు తీసుకున్నాయని విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి.

- అవినీతి ఆరోపణల ప్రభావం ప్రజల్లో తగ్గింది
- చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వెనుకబడింది
- కాళేశ్వరాన్ని ఆయుధంగా మార్చుకున్న ప్రతిపక్షం
- నీటి నిర్వహణపై ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉంది
- ఏ నిర్ణయం తీసుకున్నా ప్రభుత్వానికే నష్టం
- గతంలో కేసీఆర్‌కు ప్లస్ అయిన ప్రాజెక్టే
- నేడు ఆయనే ఆయుధంగా వాడుతున్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలం కావడం రాజకీయంగా పెద్ద లోటుగా మారింది. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించాలన్న రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. దీనివల్ల ప్రజల్లో ఈ ఆరోపణల పట్ల క్రమంగా ఆసక్తి తగ్గుతూ వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ మంత్రులు ప్రతిరోజూ కేసీఆర్ కుటుంబంపై చేస్తున్న అవినీతి ఆరోపణలను ప్రజలు ఇప్పుడు పెద్దగా పట్టించుకోవడం లేదు. దాదాపు రెండున్నరేళ్ళ కాలంలో వచ్చిన ఈ రాజకీయ మార్పు బీఆర్ఎస్ పార్టీకి ఊహించని రీతిలో ఉపశమనాన్ని ఇచ్చింది. ఆ పార్టీపై ఉన్న అవినీతి ముద్ర బలహీనపడటంతో ఇప్పుడు తిరిగి పుంజుకోవడానికి మార్గం సుగమం చేసుకుంటోంది. ప్రత్యర్థి పార్టీ చేసిన ఆరోపణలు కాలక్రమేణా ప్రజల్లో ప్రభావం కోల్పోవడం బీఆర్ఎస్‌కు ఎంతో సానుకూల అంశంగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. కాళేశ్వరం ప్రాజెక్టును ఆయుధంగా చేసుకుని బీఆర్ఎస్ నేతలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నారు. ప్రాజెక్టుల్లో నీటి లభ్యత, ఎత్తిపోతల పథకాల నిర్వహణపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు దాడికి దిగుతున్నారు. గోదావరిలో నీరు ఉన్నప్పటికీ ఎందుకు ఎత్తిపోయడం లేదని, ఏపీలో పట్టిసీమ ద్వారా నీటిని ఎలా తరలిస్తున్నారని వారు చేస్తున్న ప్రశ్నలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మిగతా 3లో..

## ఉత్తర తెలంగాణకు ఆకాశమే హద్దు

- కేంద్ర-రాష్ట్రాల సమన్వయంతో పునరుద్ధరణ ప్రక్రియ మొదలైంది
- 2028 జూన్ 2 నాటికి సేవలు ప్రారంభించడమే లక్ష్యం
- 896 ఎకరాల్లో అత్యాధునిక వసతులతో నిర్మాణం
- మెగా టెక్స్‌టైల్ పార్క్, ఐటీ రంగానికి పెద్ద ఊపు
- ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా వరంగల్‌కు గుర్తింపు

03





## పల్లె కన్నీరు పెడుతుంది చూడమ్మా..

- రాష్ట్ర రిజర్వాయర్లలో వాడుకకు కేవలం 42.18 టీఎంసీలే ఉన్నాయి
- గోదావరిలో 29.30 టీఎంసీలు, కృష్ణాలో 12.88 టీఎంసీలు మాత్రమే లభ్యం
- నీటి మట్టం ఆగస్టు నాటికి 11.01 మీటర్ల లోతుకు పడిపోనుంది
- రాష్ట్రంలో 30శాతం వర్షపాతం లోటు ఉంది, 28 జిల్లాలు ప్రభావితమయ్యాయి
- రాబోయే నెలల్లో వర్షా లు మరింత తక్కువగా కురిసే ప్రమాదం ఉంది
- తక్కువ నీటితో పండే పంటలపై దృష్టి సారిస్తూ కార్యాచరణ సిద్ధం

02

## మేడమ్.. 700 మందికి రెండే టాయిలెట్లే!

- వసతుల కల్పన కోసం విద్యార్థినుల ఆందోళన
- 700 మందికి రెండే టాయిలెట్లు
- బాత్రూంలు కడిగించుకుంటూ, ఫెయిల్ చేస్తామని వేధింపులు
- నెల రోజులుగా తాగునీరు, వాష్‌రూమ్ నీరు లేక ఇబ్బందులు
- సౌకర్యాల కోసం విద్యార్థుల దగ్గర డబ్బులు డిమాండ్

02






## ఎల్‌నినో ఎఫెక్ట్

- విద్యుత్ వినియోగం 7.5శాతం పెరిగింది
- గ్రేటర్ పరిధిలో 12శాతం అధికం
- ఉక్కపోత, ఏసీల వినియోగం పెరగడం

02

విశాల భారతి

# పల్లె కన్నీరు పెడుతుంది చూడమ్మా..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో నీటి కటకట తీవ్రరూపం దాల్చుతోంది. కృష్ణా, గోదావరి బేసిన్ల పరిధిలోని రిజర్వాయర్లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న వాడుకోదగ్గ నీటి నిల్వలు కేవలం 42.18 టీఎంసీలుగా నమోదవ్వడం ప్రభుత్వ వర్గాలను ఉలిక్కిపడేలా చేస్తోంది. ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు పూర్తిగా ప్రతికూలంగా మారాయి. అదృష్టం బాగుండి రాబోయే ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో భారీ వర్షాలు కురిస్తే తప్ప ఎగువ ప్రాంతాల నుంచి నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం లేదని అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. భూగర్భ జలాలు సైతం గణనీయంగా పడిపోతూ ఉండటంతో భవిష్యత్తుపై భయంకరమైన సంకేతాలు వెలువడుతున్నాయి. జూన్ నెలలో 9.46 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు జూలై నాటికి 10.35 మీటర్లకు పడిపోయాయి. ఆగస్టు నాటికి ఇవి మరింత తగ్గి 11.01 మీటర్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. తాగునీరు, సాగునీటి అవసరాలకు తీవ్ర ఇబ్బందులు తప్పవనే హెచ్చరికలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. గోదావరి బేసిన్ పరిధిలోని ఏడు మేజర్, ఇరవై ఎనిమిది మీడియం రిజర్వాయర్లలో ఇప్పుడు ఉన్న నిల్వల పరిస్థితి చూస్తుంటే గుండె జారిపోతోంది. మొత్తం అరవై ఆరున్నర టీఎంసీల నీరు నిల్వ ఉన్నప్పటికీ, అందులో డెడ్ స్టోరేజీ కింద ముప్పై ఏడు టీఎంసీలకు పైగా పక్కన పెట్టాల్సి ఉంది. ఫలితంగా వినియోగంలోకి వచ్చే నీరు కేవలం 29.30 టీఎంసీలకు పరిమితమైంది. ప్రధాన ప్రాజెక్టు అయిన శ్రీపాద ఎల్లంపల్లిలో పూర్తి సామర్థ్యం 20.18 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 7.85 టీఎంసీలు మాత్రమే ఉంది. ఇందులో కూడా డెడ్ స్టోరేజీ తీసేస్తే మిగిలేది 4.54 టీఎంసీలు మాత్రమే. ఇతర ప్రాజెక్టులైన నిజాంసాగర్, శ్రీరాంసాగర్, లోయర్ మానేరు, మిడ్ మానేరు, కడెం, సింగూరు జలాశయాల్లో నామమాత్రపు నీరు మాత్రమే ఉంది. ఇన్ ఫ్లోలు వందల క్యూసెక్కులకే పరిమితం కావడం వల్ల పరిస్థితి చేయి దాటిపోయిందనే చెప్పాలి. కృష్ణా నది బేసిన్లో పరిస్థితి గోదావరి కంటే దారుణంగా మారింది. రెండు మేజర్, ఎనిమిది మీడియం రిజర్వాయర్ల పూర్తి సామర్థ్యం 337.06 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 149 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంది. ఇందులో డెడ్ స్టోరేజీ కింద 136.53 టీఎంసీలను వదిలేయాల్సి రావడం వల్ల, వాడుకోదగ్గ నీరు కేవలం 12.88 టీఎంసీలే ఉన్నాయి. నాగార్జున సాగర్ పూర్తి సామర్థ్యం 312 టీఎంసీలు అయితే, ప్రస్తుత నిల్వ 137.86 టీఎంసీలు మాత్రమే. డెడ్ స్టోరేజీ 131.85 టీఎంసీలు కాబట్టి, సాగర్ లో వాడుకోగలిగింది కేవలం 6 టీఎంసీల నీరు మాత్రమే. ఈ గణాంకాలు రాష్ట్రంలోని తాగునీటి సరఫరాను తీవ్ర ప్రమాదంలో పడేశాయి. పవర్ జనరేషన్, సాగునీటి విడుదలపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. ప్రాజెక్టులన్నీ అడుగు మట్టానికి చేరుకోవడంతో రాబోయే రోజుల్లో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షపాతం లోటు రాష్ట్రవ్యాప్తంగా కరువు ఛాయలను స్పష్టంగా చూపిస్తోంది. జూన్ ఒకటి నుంచి జూలై పద్నాలుగు వరకు 228 మిల్లీమీటర్ల వర్షం పడాల్సి ఉండగా, 30 శాతం లోటుతో కేవలం 158 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 28 జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. వర్షాలు లేకపోవడంతో పంటల సాగు తీవ్రంగా దెబ్బతింటోంది. ఆగస్టులో 15 శాతం, సెప్టెంబర్ లో 42 శాతం, అక్టోబర్ లో 55 శాతం వర్షపాతం తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంకేతాలు ఇచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో నీటి నిర్వహణే అతిపెద్ద సవాలుగా మారింది. ఏ చుక్క నీటిని వృథా చేయకుండా ఆదా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం తీసుకునే కంటింజెన్సీ చర్యలు ఎంతవరకు సఫలం అవుతాయో చూడాలి. ఈ క్లిష్ట పరిస్థితుల్లో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ అత్యంత కీలకం కానుంది. ఎల్లంపల్లి, నాగార్జున సాగర్ వంటి ప్రధాన జలాశయాల నుంచి కేవలం తాగునీటికే ప్రాధాన్యత ఇస్తూ నీటిని విడుదల చేయాల్సి ఉంటుంది. భూగర్భ జలాలు అడుగంటిపోతున్న నేపథ్యంలో బోర్లు, బావుల మీద ఆధారపడే రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన సమయం ఆసన్నమైంది. వర్షాధార పంటల కంటే తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించడం వంటి చర్యలు చేపట్టాలి. నీటిని పొదుపుగా వాడుకోవడం ద్వారా మాత్రమే మనం ఈ కరువు కాలాన్ని దాటగలం. ప్రజలు కూడా నీటి వాడకం విషయంలో అప్రమత్తంగా ఉండి, ప్రతి చుక్కను విలువైనదిగా భావించి పొదుపు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై నీటి పారుదల శాఖ ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టింది. రిజర్వాయర్ల వారీగా నీటి నిల్వలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, తాగునీటి ఎద్దడి రాకుండా చూడటానికి ప్రయత్నాలు చేస్తోంది. కంటింజెన్సీ ప్రణాళికలో భాగంగా ఏ జిల్లాకు ఎంత నీరు అవసరమో లెక్కలు కడుతోంది. అయినా ప్రకృతి కరుణించకపోతే ఈ కష్టాల నుంచి గట్టెక్కడం చాలా కష్టమైన పని. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# ఎల్‌నినో ఎఫెక్ట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు విద్యుత్ వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో కనిపిస్తున్న మార్పులు, పెరిగిన ఉష్ణోగ్రతలు, ఉక్కపోత, వర్షాల తీవ్ర జాప్యం వంటి కారణాలు జూలై నెలలో కరెంటు వాడకాన్ని అసాధారణంగా పెంచేశాయి. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే విద్యుత్ వినియోగం ఏడున్నర శాతం మేర అధికమైంది. ఈ పరిస్థితులను గమనిస్తున్న టీజీఎస్పీడీసీఎల్ యాజమాన్యం సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుజాగ్రత్తలు తీసుకుంది. విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినప్పటికీ వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు సమర్థవంతమైన ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ అవసరాలు గణనీయంగా పెరగడం వెనుక ఉన్న ప్రధాన కారణాలను విశ్లేషించాల్సి ఉంది. ముఖ్యంగా గృహ అవసరాలతో పాటు వాణిజ్య, పారిశ్రామిక రంగాలు కూడా అదనపు విద్యుత్‌ను వినియోగిస్తున్నాయి. ఈ పెరిగిన డిమాండ్ తట్టుకునేలా ప్రభుత్వం ముందస్తుగా విద్యుత్ కొనుగోళ్లు జరపడం, సబ్ స్టేషన్ల సామర్థ్యాన్ని పెంపు చేయడం వంటి చర్యలు చేపట్టింది. టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ పాటిల్ గణాంకాలను వివరిస్తూ జూలై 1 నుంచి 14వ తేదీ వరకు రాష్ట్రంలో జరిగిన విద్యుత్ వినియోగంపై స్పష్టమైన సమాచారం అందించారు. ఈ పద్నాలుగు రోజుల్లో టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో ఏకంగా 2,510.23 మిలియన్ యూనిట్ల విద్యుత్ వాడకం నమోదైంది. గత ఏడాది ఇదే రెండు వారాల కాలంలో కేవలం 2,338.79 మిలియన్ యూనిట్ల వినియోగం మాత్రమే ఉంది. అంటే ఈ ఏడాది అదనంగా 171.44 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం పెరిగింది. సాధారణంగా వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ తగ్గుముఖం పడుతుంది. అయితే ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా ఉండటం గమనార్హం. అధిక తేమ, ఉక్కపోత వల్ల ప్రజలు ఎయిర్ కండీషనర్లు, కూలర్లు, ఫ్యాన్లను విపరీతంగా ఉపయోగిస్తున్నారు. దీనివల్ల నివాస గృహాలతో పాటు ఆస్పత్రులు, విద్యాసంస్థల్లో కూడా కరెంటు వినియోగం ఊహించని రీతిలో పెరిగిందని ఆయన వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యుత్ వినియోగం ఆందోళనకర స్థాయిలో పెరిగింది. టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ పాటిల్ తెలిపిన వివరాల ప్రకారం గ్రేటర్ పరిధిలో గత ఏడాది 957.79 మిలియన్ యూనిట్ల వినియోగం ఉండగా, ఈసారి అది 1,071.94 మిలియన్ యూనిట్లను దాటింది. రాష్ట్రంలోనే అత్యధిక విద్యుత్ వినియోగం జీహెచ్ఎంసీ పరిధిలోనే నమోదవుతోంది. ఐటీ కంపెనీలు, పరిశ్రమల కార్యకలాపాలు నిరంతరాయంగా సాగుతుండటంతో కరెంటు అవసరాలు మరింత పెరిగాయి. మరోవైపు వ్యవసాయ రంగంలోనూ విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. రైతులు తమ పంట పొలాలకు నీరందించేందుకు విద్యుత్ మోటార్లను ఎక్కువ సమయం ఉపయోగిస్తున్నారు. ఈ మార్పులను ముందే గుర్తించిన అధికారులు లోడ్ మేనేజ్‌మెంట్ ద్వారా నెట్‌వర్క్‌ను బలోపేతం చేశారు. ఫీడర్ల పర్యవేక్షణ, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ వంటి అంశాల్లో అధికారులు ప్రత్యేక దృష్టి సారించడం వల్ల సరఫరాలో ఎటువంటి అంతరాయాలు కలగడం లేదు.







## బోనాల పలారం బండి కార్యక్రమానికి చంద్రశేఖర్ రెడ్డికి ఆహ్వానం

**విశాల భారతి, కామారెడ్డి :** ఆదివారం నిర్వహించనున్న బోనాల పలారం బండి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని గొల్లవాడ యూత్ సభ్యులు బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆహ్వానాన్ని స్వీకరించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### భద్రాద్రి కొత్తగూడెం తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు దారబోయిన రమేష్



**విశాల భారతి** :కరకాగూడెం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తూ, రాజ్యాంగం కల్పించిన ఆదివాసీ హక్కులు, షెడ్యూల్డ్ ఏరియా చట్టాలు, పీసా చట్టం, 1/70 భూ బదిలీ నియంత్రణ వంటి చట్టాల పరిరక్షణ కోసం ప్రశ్నిస్తున్న ఆదివాసీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధికి తగదని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల హక్కులను కాలరాస్తూ జరుగుతున్న అక్రమాలు, అవినీతి, సహజ వనరుల దోపిడీపై మేము ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయడం మీ చేతకానితనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన నాయకుడు, సమస్యలను లేవనెత్తిన వారిపైనే ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తూ ఆదివాసీ ప్రజల హక్కులపై మీ పెత్తనం ఏమిటి? మా భూములు, మా అడవులు, మా సహజ వనరులు, మా రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ప్రశ్నిస్తే ధైర్యంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలకు దిగడం, మా వేలితోనే మా కంటినే పొడిచే ప్రయత్నం చేయడం సరికాదని హెచ్చరించారు. ఆదివాసీ సమాజం ఎంతో సహనంతో వ్యవహరిస్తోందని, అయితే ఆ సహనాన్ని బలహీనతగా భావించవద్దని సూచించారు. ఆదివాసీల హక్కులను అణగదొక్కే ప్రయత్నాలు, అవమానకర వ్యాఖ్యలు, ప్రజలను తప్పుదారి పట్టించే రాజకీయాలు ఇకపై సహించబోమన్నారు. ఇకనైనా మీ తీరు మార్చుకుని ప్రజా సమస్యలపై మాట్లాడాలని, వ్యక్తిగత విమర్శలను మానుకోవాలని సూచిస్తున్నాం. లేనిపక్షంలో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ ప్రజానీకం ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టబద్ధంగా మీకు తగిన సమాధానం చెప్పే పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నాం. ప్రజా సమస్యలపై చర్చకు మేము ఎప్పుడూ సిద్ధమే. కానీ ఆదివాసీ సమాజాన్ని అవమానించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే తుడుందెబ్బ ఉద్యమం మౌనంగా ఉండదని స్పష్టం చేస్తున్నాం.

# బోనమెత్తిన గోల్కొండ



**మొదటిపేజీ తరువాయి**

ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు. బోనాల ఉత్సవం సందర్భంగా ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, నిధుల కొరత లేకుండా చూస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ సహకారాన్ని అభినందించారు. రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మంత్రి కొండా సురేఖ కీలక ప్రసంగం చేశారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహిస్తోందని ఆమె పేర్కొన్నారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి బోనం సమర్పించడం ద్వారా భూతల్లి శాంతించాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆమె ఆకాంక్షించారు. ఎల్ నినో ప్రభావం తొలగిపోయి రైతన్నల కళ్లలో ఆనందం చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, అమ్మవారి దీవెనలు ప్రజలందరికీ ఉండాలని ఆమె ప్రార్థించారు. ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను చాటిచెప్పే పండుగ బోనాలు అని ఆమె కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి పండుగలను మరింత ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె వెల్లడించారు. భక్తులందరూ అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆమె కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. బోనాల ఉత్సవాల కోసం కేవలం పెద్ద దేవాలయాలే కాకుండా చిన్న దేవాలయాలకు కూడా తగిన నిధులు కేటాయిస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, సామాన్యులకు కూడా పండుగ ఫలాలు అందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆమె తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల ఏర్పాట్లు చేశామని, పోలీసు యంత్రాంగం రక్షణ కల్పిస్తోందని చెప్పారు. దర్శనం సులభతరం చేసేందుకు క్యూలైన్లు, మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అందరినీ ఆదుకుంటుందని ఆమె వివరించారు. ప్రజలందరూ ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో పలువురు ప్రముఖులు కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఈ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ డైరక్టర్ హనుమంతరావు హాజరయ్యారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, సాంస్కృతిక శాఖ డైరక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించారు. గోల్కొండ జగదాంబిక ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. అధికారుల సమన్వయం వల్ల బోనాల ప్రారంభోత్సవం ఎంతో క్రమశిక్షణతో, ఘనంగా ముగిసింది. స్థానికులు, భక్తులు ప్రభుత్వ చొరవను అభినందించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆషాఢ బోనాల సందడి మొదలైంది. గోల్కొండ కోటలో ప్రారంభమైన ఈ ఉత్సవాలు నగరంలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిధులు ఆలయాల అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయి. ఆధ్యాత్మికతను చాటిచెప్పే ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం తెలంగాణ ప్రజల గొప్పతనం. వచ్చే రోజుల్లో జరిగే ఉత్సవాలు మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రజలందరి సంక్షేమం కోసం అమ్మవారిని ప్రార్థిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగుతాయి. కళాకారులకు ప్రోత్సాహం అందిస్తూ ప్రభుత్వం వారి జీవనోపాధికి భరోసా కల్పిస్తోంది. ఈ బోనాల ఉత్సవం రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులను, ఐశ్వర్యాన్ని ప్రసాదించాలని కోరుకుందాం. తెలంగాణ వైభవాన్ని చాటిచెప్పేలా ఈ ఉత్సవాలు సాగుతున్నాయి. పండుగ వెలుగుల్లో భక్తులందరూ పరవశించిపోతున్నారు.

# మేడమ్.. 700 మందికి రెండే టాయిలెట్లే!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గిరిజన గురుకుల హాస్టల్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు అత్యంత దయనీయంగా మారాయి. సుమారు ఏడు వందల మంది విద్యార్థినులు ఒకేచోట నివాసం ఉంటున్న ఈ వసతి గృహంలో కనీస సదుపాయాలు సైతం కరువయ్యాయి. రోజురోజుకీ క్షీణిస్తున్న పరిశుభ్రత కారణంగా విద్యార్థినులు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కేవలం రెండు టాయిలెట్లు మాత్రమే అందుబాటులో ఉండటంతో, వేలాది మంది బాలికలు ప్రతినిత్యం నరకం చూస్తున్నారు. ఈ దారుణ పరిస్థితులపై విద్యార్థినులు పదేపదే యాజమాన్యానికి ఫిర్యాదు చేసినప్పటికీ, ఉన్నతాధికారుల నుంచి ఎటువంటి స్పందన లభించలేదు. హాస్టల్ సిబ్బంది బాధ్యతారాహిత్యం వల్ల బాలికల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరడంతో, విద్యార్థినులు తమ నిరసనను వ్యక్తం చేయడానికి రోడ్లపైకి రావాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ ఘటన గిరిజన సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తీరుపై సమాజంలో పెద్ద ఎత్తున చర్చను రేకెత్తిస్తోంది. నిరసన ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినులు తాము ఎదుర్కొంటున్న వేదనను మీడియా ముందు ఆవేదనతో పంచుకున్నారు. దోమలు, పురుగుల స్వైరవిహారం వల్ల తమ శరీరంపై అలర్జీలు వస్తున్నాయని వారు వాపోయారు. వాష్‌రూమ్‌ల పరిశుభ్రత బాధ్యతను బలవంతంగా తమపైనే రుద్దుతున్నారని, క్లీనింగ్ చేయని పక్షంలో ప్రిన్సిపాల్ వేధిస్తున్నారని వారు ఆరోపణలు చేశారు. ప్రతి విద్యార్థిని ఇరవై రూపాయలు చొప్పున చెల్లిస్తేనే పారిశుధ్య పనులు చేయిస్తామని, లేదంటే విద్యార్థినులే ఆ పనులు పూర్తి చేసుకోవాలని ప్రిన్సిపాల్ హుకుం జారీ చేయడం విడ్డూరంగా మారింది. చిన్నారుల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత గల స్థానాల్లో ఉన్న వ్యక్తులే, ఇటువంటి అమానవీయమైన పద్ధతులను అవలంబించడం తీవ్ర విచారకరం. చదువుకోవడానికి వచ్చిన తమను చదువుపై శ్రద్ధ చూపే అవకాశం లేకుండా, ఇలాంటి పనులతో వేధించడం సరైన పద్ధతి కాదని బాలికలు గొల్లుమన్నారు. గత ఏడాది కాలంగా తాగునీటి సరఫరా సరిగ్గా లేకపోవడం విద్యార్థినుల కష్టాలను మరింత రెట్టింపు చేసింది. ఒక పక్క నీటి ఎద్దడి, మరోపక్క వాష్‌రూమ్‌లలో నీటి సౌకర్యం లేకపోవడంతో బాలికలు తీవ్ర ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు. మోటార్ పంపు రిపేర్ చేయించమని కోరినందుకు, తిరిగి విద్యార్థినులనే డబ్బులు అడగడం హాస్టల్ యాజమాన్య తీరుకు నిదర్శనం. ఒకవేళ సమస్యలను ఎత్తిచూపితే, పరీక్షల్లో మార్కులు తగ్గిస్తామని, ఫెయిల్ చేస్తామని సిబ్బంది భయపెడుతున్నట్లు విద్యార్థినులు వెల్లడించారు. అధికారం ఉందని అభం శుభం తెలియని బాలికల భవిష్యత్తుతో ఆడుకోవడం ఎంతో అన్యాయం. కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యతను గాలికి వదిలేసి, ఇలాంటి బెదిరింపులకు పాల్పడటం విద్యా వ్యవస్థకే అవమానకరం. ఈ పరిస్థితులపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు గట్టిగా డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆవేదనను గమనించిన మంత్రి సీతక్క ఈ వివాదంలో వేగంగా జోక్యం చేసుకున్నారు. నిరసన తెలుపుతున్న బాలికల వద్దకు చేరుకుని వారి బాధలను సావధానంగా విన్నారు. తక్షణమే టాయిలెట్ల కొరతను అధిగమించడానికి అవసరమైన చర్యలు చేపడతామని ఆమె హామీ ఇచ్చారు. పారిశుధ్య విషయంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతని, ఇటువంటి లోపాలను ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మంత్రి హామీతో విద్యార్థినులు శాంతించి, తమ హాస్టల్‌కు వెనుదిరిగారు. సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడటంతో బాలికల్లో కొంత ఊరట లభించింది. ప్రజాప్రతినిధులు ఇలాగే బాధ్యతాయుతంగా స్పందిస్తే, వ్యవస్థలో మార్పు సాధ్యమవుతుందని ఈ ఘటన నిరూపించింది. ప్రభుత్వ హాస్టళ్లలో ఉన్న వసతులపై పర్యవేక్షణ పెంచాల్సిన ఆవశ్యకతను ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. కేవలం నిధులు కేటాయించడమే కాకుండా, అవి సద్వినియోగం అవుతున్నాయో లేదో తెలుసుకోవడానికి క్రమబద్ధమైన ఆడిట్ జరగాలి. ఏడు వందల మందికి కేవలం రెండు టాయిలెట్లు ఉండటం, మౌలిక వసతుల నిర్వహణ ఎంత దయనీయంగా ఉందో తెలియజేస్తోంది. బాధ్యత గల అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులు రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి రావడం, వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపుతోంది. సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, వారి పనితీరును సమీక్షించే యంత్రాంగం బలోపేతం కావాలి. విద్యార్థుల ప్రాథమిక హక్కులను కాపాడటంలో రాజీ పడకూడదు. నాణ్యమైన వసతులు కల్పించడం ద్వారానే, గ్రామీణ ప్రాంత విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది. ముందుముందు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. గిరిజన విద్యార్థినుల పట్ల మరింత ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి సమస్యలను పరిష్కరించడానికి శాశ్వత చర్యలు తీసుకోవాలి. వసతి గృహాల నిర్వహణలో పారదర్శకతను పాటిస్తూ, ప్రతి విద్యార్థినికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలి. ప్రిన్సిపాల్ నుంచి వార్డెన్ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలే తప్ప, అడ్డంకిగా మారకూడదు. ఈ ఘటన పాఠంగా తీసుకుని, రాష్ట్రంలోని అన్ని హాస్టళ్లలో సదుపాయాల పరిస్థితిని సమీక్షించాలి. విద్యార్థినుల ఆవేదనను ఆలకించిన మంత్రి సీతక్క మాదిరిగానే, ఇతర అధికారులు కూడా స్పందించాలి. భవిష్యత్తులో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటం ద్వారానే, విద్యా ప్రమాణాలను పెంచడం సాధ్యమవుతుంది.

# మద్యం బెల్ట్ షాపులు మూసివేయాలి

### ఎక్సైజ్ ఉమ్మడి జిల్లా కమిషనర్ సోమిరెడ్డి కి సిపిఎం వినతి

**భద్రాచలం, విశాల భారతి;** భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా ఉన్న మద్యం బెల్టు షాపులను వెంటనే మూసివేయాలని సిపిఎం, భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిషనర్ సోమిరెడ్డికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు మాట్లాడుతూ భద్రాచలం గ్రామపంచాయతీ గత నెల 15వ తేదీన పట్టణంలో మద్యం బెల్టు షాపులను నిషేధిస్తూ తీర్మానం చేయడం జరిగిందని గ్రామపంచాయతీ తీర్మానం అనుసరించి భద్రాచలం పట్టణంలో విచ్చలవిధిగా ఉన్న మద్యం బెల్టు షాపులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు సమక్షంలో గ్రామపంచాయతీ పాలకమండలి మద్యం బెల్టు షాపులను నిషేధిస్తూ తీర్మానం చేసినప్పటికీ అమలు జరగటం లేదని అన్నారు. పాలకమండలి చేసిన తీర్మానాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం సమీపంలోనే బెల్టు షాపులు ఉన్నాయని అన్నారు. మద్యం బెల్ట్ షాపులు వద్ద ఇటీవల కాలంలో అనేక ఘర్షణలు జరిగి హత్యలు జరిగిన ఉదంతాలు ఉన్నాయని వాటిని నియంత్రించాలంటే బెల్టు షాపులు మూతపడాలని అన్నారు. విచ్చలవిడిగా అన్ని వీధులలో బెల్ట్ షాపులు ఉండడం ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. తీర్మానం చేసిన గ్రామపంచాయతీ పాలకమండలి తీర్మానం అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం తీసుకున్న కమిషనర్ సోమిరెడ్డి మాట్లాడుతూ పర్మిట్ ఉన్న మద్యం షాపులు ఉండగా బెల్టు షాపులు అవసరం లేదని తక్షణమే వాటిని తొలగిస్తామని హామీ ఇచ్చారు.






# కాళేశ్వరంతోనే... దెబ్బకు దెబ్బ!

**మొదటిపేజీ తరువాయి**

కేవలం ఆరోపణలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్తూ, రేవంత్ రెడ్డిని అసమర్థుడిగా చిత్రీకరించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందనే సంకేతాలు ప్రజల్లోకి బలంగా వెళ్తున్నాయి. కేవలం రాజకీయ విమర్శలే కాకుండా ప్రాజెక్టుల పనితీరుపై కూడా బీఆర్ఎస్ చేస్తున్న పోరాటం ఇప్పుడు రాష్ట్రంలో కొత్త చర్చకు దారితీసింది. ఈ ఒత్తిడికి తలొగ్గి కాంగ్రెస్ మంత్రులు హడావుడిగా దేవాదుల ప్రాజెక్టు సందర్శించి మోటార్లను ఆన్ చేయించాల్సిన పరిస్థితి వచ్చింది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఒత్తిడికి లొంగిపోయిందన్న భావనను కలిగిస్తోంది. భవిష్యత్తులో మిగిలిన ప్రాజెక్టుల్లో కూడా నీటిని ఎత్తిపోయక తప్పని పరిస్థితి నెలకొంది. ఒకవేళ ప్రభుత్వం నీటిని ఎత్తిపోస్తే, అది బీఆర్ఎస్ వాదనలు నిజమని పరోక్షంగా అంగీకరించినట్లే అవుతుంది. అలా కాకుండా ఎత్తిపోయనట్లయితే, ప్రజల ఆగ్రహానికి గురై ప్రభుత్వ ప్రతిష్ట మరింత మసకబారుతుంది. ఏ నిర్ణయం తీసుకున్నా రేవంత్ రెడ్డి సర్కారుకు రాజకీయంగా ఇబ్బందులు తప్పేలా లేవు. ఈ రాజకీయ చదరంగంలో బీఆర్ఎస్ వ్యూహాలు పక్కాగా అమలవుతుండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఇది రాబోయే ఎన్నికల ఫలితాలపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని కనిపిస్తోంది. చరిత్రలో ఒక ప్రాజెక్టు ఒకే ప్రభుత్వానికి రెండు రకాల ఫలితాలను ఇవ్వడం చాలా అరుదైన పరిణామం. కాళేశ్వరం ప్రాజెక్టు నాడు కేసీఆర్ విజయానికి చిహ్నంగా నిలిస్తే, నేడు అదే ప్రాజెక్టు ద్వారా రేవంత్ రెడ్డిని ఇరుకున పెట్టేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. అప్పుడు కాళేశ్వరం కీర్తిని పెంచితే, ఇప్పుడు అదే ప్రాజెక్టు వైఫల్యంపై రేవంత్ సర్కారును నిందిస్తూ బీఆర్ఎస్ దూకుడు పెంచింది. ఇది కేవలం రాజకీయ దాడి మాత్రమే కాదు, పరిపాలనలో ఉన్న వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నంగా సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై దోషులనే ముద్ర వేసేందుకు బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రయత్నాలు ప్రజల్లోకి వెళ్తున్నాయి. ఒకే ప్రాజెక్టు ఆధారంగా రెండు పార్టీలు తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు, ఒకరిని మించి మరొకరు ప్రయత్నిస్తుండటం ప్రస్తుత రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరమైన అంశంగా మారింది. ఇది రాజకీయాల్లో అశాశ్వతమైన విజయాలను సూచిస్తుంది. రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదని, పరిస్థితి ఎప్పుడు ఎలా మారుతుందో ఈ పరిణామాలే నిరూపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. గతంలో తాము ఎదుర్కొన్న విమర్శలను, ఇప్పుడు ప్రతిపక్షంగా తిరిగి కాంగ్రెస్‌పైనే ప్రయోగిస్తూ బీఆర్ఎస్ పైచేయి సాధిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు రేవంత్ రెడ్డికి గళాన్ని మూయించే ఆయుధంగా మారింది. పరిపాలనాపరమైన లోపాలను ప్రజల ముందు ఉంచుతూ, ప్రభుత్వ అసమర్థతను ఎండగట్టడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. రాజకీయ విచిత్రాల కలయికలో భాగంగా జరుగుతున్న ఈ పోరాటం, రాబోయే రోజుల్లో ఎలాంటి సంచలనాలకు దారితీస్తుందో చూడాలి. ఒక ప్రాజెక్టు పేరుతో మొదలైన రాజకీయం చివరకు ఏ పార్టీకి గెలుపును కట్టబెడుతుందో వేచి చూడాల్సిందే. కాళేశ్వరం ఇప్పుడు కేవలం ఒక ప్రాజెక్టు కాదు, అది తెలంగాణ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే కేంద్ర బిందువుగా మారింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకుల కొరత..

**జిల్లాలో 51 ఖాళీలు – బోధనపై తీవ్ర ప్రభావం**

**పాల్వంచ విశాల భారతి:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ అతిథి అధ్యాపకుల (గెస్ట్ లెక్చరర్ల) నియామకంపై ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వకపోవడంతో విద్యార్థుల బోధనకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల పరిస్థితి దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. జిల్లాలో మొత్తం ఐదు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉండగా, ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలకు చెందిన సుమారు 840 మంది విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం తరగతులు ఇప్పటికే జూన్ 8 నుంచే ప్రారంభమయ్యాయి. తాజాగా ఈ నెల 6 నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థుల తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. అయితే విద్యార్థులకు బోధించాల్సిన అధ్యాపకులే లేకపోవడంతో తరగతుల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. గత విద్యా సంవత్సరంలో జిల్లాలోని కళాశాలల్లో మొత్తం 96 మంది అధ్యాపకులు పనిచేశారు. అందులో ప్రభుత్వ, కాంట్రాక్టు లెక్చరర్లు కేవలం 34 మంది మాత్రమే ఉండగా, మిగిలిన 62 మంది గెస్ట్ లెక్చరర్లు ఉన్నారు. ఈసారి వారి నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో ప్రస్తుతం కేవలం శాశ్వత, కాంట్రాక్టు అధ్యాపకులతోనే కళాశాలలు కొనసాగుతున్నాయి. దీంతో విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లో బోధన అందించడం కష్టసాధ్యంగా మారింది. జిల్లాలోని కళాశాలల వారీగా ఖాళీలను పరిశీలిస్తే పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 16, కొత్తగూడెం కళాశాలలో 8, భద్రాచలం కళాశాలలో 22, మణుగూరు కళాశాలలో 6, ఇల్లందు కళాశాలలో 5 ఖాళీలు ఉన్నాయి. మొత్తం 51 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది గెస్ట్ లెక్చరర్ల నియామక ప్రక్రియ ఆలస్యమవుతుండడం వల్ల విద్యా సంవత్సరం ప్రారంభంలోనే బోధన దెబ్బతింటోంది.

# అటకెక్కిన ప్రజా సమస్యలు!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పది ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రులను నియమించింది. గత ప్రభుత్వ హయాంలో ఈ వ్యవస్థ నీరుగారిపోయిందని భావించిన రేవంత్ రెడ్డి సర్కారు, కొత్తగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 2023 డిసెంబర్ 24న సమర్థులైన మంత్రులకు ఆ బాధ్యతలను అప్పగించింది. ప్రజాపాలనలో భాగస్వాములు కావాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సీఎం పదేపదే దిశానిర్దేశం చేశారు. అయితే, ఆశించిన స్థాయిలో ఈ వ్యవస్థ పనితీరు లేకపోవడంపై క్షేత్రస్థాయిలో తీవ్ర అసహనం కనిపిస్తోంది. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల వేగం, అధికారుల మధ్య సమన్వయం వంటి కీలక అంశాల్లో ఇన్‌చార్జి మంత్రుల పాత్ర నామమాత్రంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిర్దేశం ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి జరగాల్సిన డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ సమావేశాలు చాలా చోట్ల మొక్కుబడిగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలెక్టర్ల సమావేశాల్లో ఈ అంశంపై సీరియస్ హెచ్చరికలు జారీ చేసినా, క్షేత్రస్థాయిలో మార్పు కనిపించడం లేదని ఎమ్మెల్యేలు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది ఇన్‌చార్జి మంత్రులు తమకు అప్పగించిన జిల్లాల్లో కనీసం పర్యటించకపోవడం ఆశ్చర్యకరం. కొన్ని సందర్భాల్లో మంత్రులు పర్యటించినా, అవి తమ సొంత శాఖలకు సంబంధించిన సమీక్షలకే పరిమితం అవుతున్నాయి తప్ప, జిల్లా సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదనేది బహిరంగ రహస్యం. పర్యవేక్షణ లోపించడం వల్ల అధికార యంత్రాంగం కూడా ఎవరికి వారుగా బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ ఫైళ్లను పెండింగ్‌లో పెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాల అభివృద్ధిలో వివిధ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం పెను సమస్యగా మారింది. ఇందిరమ్మ ఇళ్లు, గ్రామీణ రహదారులు, తాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ రంగం, వైద్య, విద్య వంటి కీలక విభాగాల మధ్య కోఆర్డినేషన్ లేక పనులు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. ఇన్‌చార్జి మంత్రులు చొరవ తీసుకుని ఈ శాఖల అధికారులను సమన్వయం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, వారు ఆ బాధ్యతలను విస్మరిస్తున్నారు. దీంతో జిల్లా కలెక్టర్లే స్వయంగా అన్ని శాఖల



సమీక్షలు నిర్వహించాల్సి వస్తోంది. నిధుల లభ్యత, అడ్డంకులు, క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించడంలో మంత్రి జోక్యం ఉంటేనే వేగం పెరుగుతుంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో శాఖల మధ్య సమన్వయం కొరవడటంతో సామాన్యుల ప్రజా సమస్యలు అటకెక్కుతున్నాయి. ఇదంతా మంత్రి పర్యవేక్షణ లోపమేనని పలువురు విశ్లేషిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల అమలు, ప్రజాపాలన లక్ష్యాలపై ఎంతగా ఒత్తిడి తెస్తున్నా, క్షేత్రస్థాయిలో మంత్రుల వైఖరిలో మార్పు రావడం లేదు. ఆయా జిల్లాల అధికారుల సమాచారం మేరకు ఇప్పటివరకు అత్యంత తక్కువ సంఖ్యలోనే అధికారిక డిస్ట్రిక్ట్ రివ్యూ మీటింగ్లు జరిగాయి. ఆ జరిగిన సమావేశాలు కూడా కేవలం ప్రత్యేక పరిస్థితుల్లో లేదా వరదలు, విపత్తుల వంటి అత్యవసర సమయాల్లోనే నిర్వహించారు. మంత్రులు తమ బాధ్యతలను గాలికి వదిలేయడంతో అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మంత్రి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, సమస్యలను స్వయంగా విశ్లేషిస్తేనే బాధ్యత పెరుగుతుంది. కానీ, ముఖ్యమంత్రి పర్యటనలు ఉన్నప్పుడు మాత్రమే మంత్రులు రివ్యూలు నిర్వహిస్తూ, ఆ తర్వాత జిల్లాల ముఖం చూడకపోవడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రస్తుత ఇన్‌చార్జి మంత్రుల జాబితాను పరిశీలిస్తే, ఆదిలాబాద్‌కు జూపల్లి కృష్ణారావు, నిజామాబాద్‌కు సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వరరావు, వరంగల్‌కు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మంకు వాకిటి శ్రీహరి, నల్లగొండకు అడ్లూరి లక్ష్మణ్, మహబూబ్‌నగర్‌కు దామోదర రాజనర్సింహ, మెదక్‌కు వివేక్ వెంకటస్వామి, రంగారెడ్డికి శ్రీధర్ బాబు, హైదరాబాద్‌కు పొన్నం ప్రభాకర్ నియమితులయ్యారు. వీరిలో చాలా మంది కేబినెట్ విస్తరణ తర్వాత మార్పులకు లోనయ్యారు. బాధ్యతలు చేపట్టిన కొత్తలో చూపిన ఉత్సాహం ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. మంత్రులు తమ సొంత నియోజకవర్గాలకు లేదా శాఖలకు మాత్రమే పరిమితం కాకుండా, తమకు కేటాయించిన జిల్లా మొత్తాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి పర్యవేక్షించాల్సి ఉంది. లేనిపక్షంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన లక్ష్యాలు నీరుగారే ప్రమాదం ఉంది. రాబోయే రోజుల్లో అయినా ఇన్‌చార్జి మంత్రులు తమ తీరు మార్చుకుని, జిల్లా స్థాయి సమీక్షలను పకడ్బందీగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడం, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ ఫైళ్లను క్లియర్ చేయడం, అభివృద్ధి పనుల్లో వేగం పెంచడం వంటి బాధ్యతలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సమీక్షలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో క్షేత్ర పర్యటనలతో అప్రమత్తం కావాలి. అప్పుడే ప్రజలకు ప్రభుత్వ పాలన పట్ల నమ్మకం కలుగుతుంది. మంత్రులు స్వయంగా చొరవ తీసుకుని, ఆఫీసర్ల మధ్య సమన్వయం కలిగిస్తేనే జిల్లాలు అభివృద్ధి పథంలో ముందుకెళ్తాయి. బాధ్యతను గుర్తెరిగి, జిల్లాలపై ఫోకస్ పెట్టకపోతే, ప్రజాగ్రహానికి గురికాక తప్పదని పాలకులు గ్రహించాలి.

## విద్యార్థుల భద్రతకు 'సురక్షా కవచ్ క్లబ్'

- సైబరాబాద్ పోలీస్–ఎస్‌సీఎస్‌సీ సంయుక్త వినూత్న కార్యక్రమం

**సైబరాబాద్ విశాల భారతి ;** విద్యార్థుల్లో భద్రతా అవగాహన పెంపొందించి, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సైబరాబాద్ పోలీసులు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ), సంకల్ప్ సంస్థ సంయుక్తంగా 'సురక్షా కవచ్ క్లబ్'ను ప్రారంభించాయి. లింగంపల్లి ప్రాంతానికి చెందిన 20కిపైగా పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేశ్ విద్యార్థులకు సైబర్ నేరాలు, మొబైల్ ఫోన్ వినియోగం, ఆన్‌లైన్ గేమింగ్, రోడ్డు భద్రత, మైనర్లు వాహనాలు నడపడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా, శిశు భద్రత విభాగం డీసీపీ కె. సృజన మంచి స్పర్శ–చెడు స్పర్శ, ఆరోగ్యకర జీవనశైలి, వేధింపులపై స్పందించే ధైర్యం గురించి వివరించారు. ఎస్‌సీఎస్‌సీ ప్రతినిధులు విద్యార్థులే తమ పాఠశాలల్లో భద్రతా వాలంటీర్లుగా పనిచేసే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా మియాపూర్‌లోని శ్రీ శారద విద్యా మందిర్ పాఠశాల అమలు చేస్తున్న చక్కెర రహిత క్యాంపస్, పోషకాహార కార్యక్రమాలను అభినందించారు. చివరగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి సురక్షితమైన, ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# టీజీ20 విజేతలతో సీఎం రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి**

లీగ్ ముగిసిన అనంతరం విజేత జట్టు సభ్యులు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి తమ అనుభవాలను పంచుకున్నారు. క్రీడాకారులతో సమావేశమైన సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ లీగ్ గ్రామీణ క్రీడాకారుల కెరీర్‌కు గొప్ప సోపానంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో క్రీడా రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే తమ లక్ష్యమని, ఇందుకోసం యువత కఠిన శ్రమతో ముందుకు సాగాలని ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ ప్రత్యేకంగా సమగ్ర స్పోర్ట్స్ పాలసీని రూపొందించింది. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే ప్రతిభావంతులకు భారీ నగదు ప్రోత్సాహకాలు అందించడంతో పాటు డీఎస్పీ వంటి ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలను కూడా కల్పిస్తోంది. ఇప్పటికే సిరాజ్, నిఖత్ జరీన్, దీప్తి జీవాంజి వంటి క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా గుర్తు చేశారు. క్రీడాకారులు తమ ఆటకు పూర్తిస్థాయిలో అంకితమైతే ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతిభ ఉన్న అభ్యర్థులను గుర్తించి వారిని ప్రపంచస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఆటగాళ్లు ఏ రంగం ఎంచుకున్నా సరే పూర్తి స్థాయి దృష్టి కేంద్రీకరించకపోతే విజయం సాధ్యం కాదని, పట్టుదలతో సాధన చేస్తేనే అద్భుతాలు సృష్టించగలరని యువతకు ఆయన హితబోధ చేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అత్యాధునిక మౌలిక సదుపాయాలతో స్టేడియంను ఆధునీకరించి ప్రపంచస్థాయి క్రీడా పోటీలకు వేదికగా మారుస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే క్రీడా రంగంలో శాస్త్రీయ శిక్షణ కోసం రాష్ట్రంలో ప్రత్యేకంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. క్రీడాకారులకు కావాల్సిన అన్ని రకాల వసతులు, శిక్షణ సౌకర్యాలను కల్పించడం ద్వారా వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసే ప్రయత్నం



జరుగుతోంది. గచ్చిబౌలి స్టేడియం అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభించి అత్యంత తక్కువ కాలంలోనే పనులు పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో క్రీడా కౌశలాన్ని మెరుగుపరిచేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని, దీనివల్ల గ్రామీణ క్రీడాకారులు కూడా గొప్ప అవకాశాలను పొందుతారని ఆయన వివరించారు. తెలంగాణ టీ20 లీగ్‌లో సాధించిన ఈ విజయం క్రీడాకారుల జీవితంలో ఒక గొప్ప మలుపు కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ లీగ్‌లో ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లు భవిష్యత్తులో భారత జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని ఆయన కోరారు. ఒక క్రీడాకారుడు జాతీయ జట్టులో చోటు సంపాదించుకోవాలంటే స్థానిక స్థాయి నుంచే అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం చాలా అవసరమని రేవంత్ రెడ్డి సూచించారు. మన రాష్ట్ర క్రీడాకారులకు ఉన్న ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని పతకాలు సాధించడం ద్వారా రాష్ట్ర కీర్తిని దశదిశలా వ్యాపింపజేయాలని ఆయన కోరారు. లీగ్ విజయంతో ఆత్మవిశ్వాసం పెంచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆటగాళ్లకు సూచించారు. రాజకీయాలతో సంబంధం లేకుండా క్రీడలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. క్రీడాకారుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడం, అవసరమైన చోట స్టేడియంలను నిర్మించడం వంటి పనులపై ప్రభుత్వం దృష్టిసారించింది. క్రీడల్లో రాణించే వారిని గుర్తించి వారికి సరైన సమయంలో ప్రోత్సాహం అందించడం వల్ల మరిన్ని విజయాలు సాధించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వాలు క్రీడాకారులను నిర్లక్ష్యం చేసినప్పటికీ ఇప్పుడు తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ప్రతిభ ఉన్న పేద క్రీడాకారులను ఆర్థికంగా ఆదుకోవడం ద్వారా వారిలోని అసాధారణ నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. క్రీడల పట్ల యువతలో ఆసక్తిని పెంచేందుకు పాఠశాల స్థాయి నుంచే క్రీడా పోటీలను నిర్వహిస్తూ ప్రతిభావంతులను ఎంపిక చేస్తున్నామని పేర్కొన్నారు. క్రీడా స్ఫూర్తితో నిరంతరం సాధన చేస్తేనే లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుందని యువతకు ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని క్రీడా లీగ్‌లను నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని రేవంత్ రెడ్డి చెప్పారు. కబడ్డీ, వాలీబాల్ వంటి ఇతర క్రీడలకు కూడా టీ20 తరహాలోనే లీగ్‌లను ప్రవేశపెట్టి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రం క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాలని, ఇక్కడ నుంచి వందలాది మంది క్రీడాకారులు దేశానికి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు లభించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని, ఎటువంటి సమస్యలున్నా ప్రభుత్వం వెంటనే స్పందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. క్రీడాకారులు ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉంటూ ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడా రంగంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు భవిష్యత్తులో అద్భుతమైన ఫలితాలను ఇస్తాయని ఆయన గట్టిగా నమ్ముతున్నారు.

# అంధకారంలో తెలంగాణ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ విద్యుత్తు రంగంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తు కోతలు అత్యంత దారుణంగా మారాయని ఆయన ఆరోపించారు. కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే దాదాపు 11 జిల్లాల్లోని సబ్ స్టేషన్ల ఎదుట రైతులు ఆందోళనలు చేపట్టడం రాష్ట్రంలో విద్యుత్తు కొరత ఏ స్థాయికి చేరిందో స్పష్టం చేస్తోందని హరీశ్ రావు పేర్కొన్నారు. ప్రభుత్వం బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమైందని, ఫలితంగా సాధారణ ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. కేవలం కరెంట్ కోతలే కాకుండా నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తామన్న హామీలు కూడా గాలిలో కలిసిపోయాయని ఆయన మండిపడ్డారు. విద్యుత్తు శాఖ మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్క ఈ విషయాన్ని కనీసం సమీక్షించకపోవడం దారుణమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల కరెంట్ లేక పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుత విద్యుత్తు సంక్షోభానికి ప్రధాన కారణం థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో బొగ్గు నిల్వలు లేకపోవడమేనని హరీశ్ రావు విశ్లేషించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఎంతలా ఉందంటే కనీసం వారం రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు కూడా ప్లాంట్లలో లేవని ఆయన ఆరోపించారు. విద్యుత్తు ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకును సమకూర్చుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉండటం గమనార్హం. కాకతీయ, సింగరేణి, భద్రాద్రి వంటి కీలక పవర్ ప్లాంట్లలో దాదాపు 60 శాతం యూనిట్లు నిలిచిపోయాయని ఆయన డేటాతో సహా వివరించారు. యాదాద్రి ప్లాంట్ లో ఒకటి, నాలుగు యూనిట్లను పూర్తిగా మూసివేయడం వల్ల ఉత్పత్తి గణనీయంగా పడిపోయిందని ఆయన చెప్పారు. దీనివల్ల 16 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడం రాష్ట్ర అవసరాల దృష్ట్యా ఆందోళనకరమని ఆయన తెలిపారు. ప్రభుత్వం బొగ్గు సరఫరాను సక్రమంగా పర్యవేక్షించకపోవడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని ఆయన విమర్శించారు. కనీస నిర్వహణ ప్రమాణాలు పాటించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యంపై హరీశ్ రావు సమగ్రమైన గణాంకాలను బయటపెట్టారు. తెలంగాణ థర్మల్ విద్యుత్తు స్థాపిత సామర్థ్యం మొత్తం 7,180 మెగావాట్లు కాగా, నిన్న నమోదైన ఉత్పత్తి కేవలం 3,190 మెగావాట్లు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. అంటే సగం ఉత్పత్తి కూడా జరగని దయనీయ స్థితిలో పవర్ ప్లాంట్లు ఉన్నాయని ఆయన వెల్లడించారు. భద్రాద్రి ప్లాంట్‌లోనే సుమారు 270 మెగావాట్ల ఉత్పత్తి ఆగిపోయిందని ఆయన తెలిపారు. ఉత్పత్తి సగం కంటే తక్కువ పడిపోవడం వల్లే రాష్ట్రంలో ఎప్పుడు పడితే అప్పుడు విద్యుత్తు సరఫరా నిలిచిపోతోందని ఆయన పేర్కొన్నారు. అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ విద్యుత్తును సకాలంలో అందించడంలో విఫలమవుతోందని ఆయన విమర్శించారు. పంటలకు అవసరమైన విద్యుత్తు అందక రైతులు ఆందోళన చెందుతున్నా అధికారుల్లో ఎటువంటి స్పందన లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులు రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆయన హెచ్చరించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి 24 గంటల విద్యుత్తు




ఇస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని, కానీ క్షేత్రస్థాయిలో కనీసం 8 గంటల సరఫరా కూడా ఉండటం లేదని హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. కొన్ని జిల్లాల్లో అయితే కేవలం 6 గంటలకే విద్యుత్తు పరిమితమవుతోందని రైతులు తమకు ఫిర్యాదు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యుత్తు అధికారులను అడిగితే ఎవరూ పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం నుండి సరైన ఆదేశాలు లేకపోవడం వల్లే ఈ అస్తవ్యస్త పరిస్థితి నెలకొందని ఆయన విమర్శించారు. భట్టి విక్రమార్క విద్యుత్తు, బొగ్గు శాఖలను నిర్వహిస్తున్నప్పటికీ ఒక్కసారి కూడా క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించకపోవడం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు. నిరంతర విద్యుత్తు పేరుతో రైతులను మోసం చేయడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. రైతులు పండించే పంటలు ఆశించిన స్థాయిలో దిగుబడి రావాలంటే విద్యుత్తు సరఫరా కీలకం అని, అటువంటిది కోతలు విధించడం రైతుల జీవితాలతో చెలగాటం ఆడటమేనని ఆయన వ్యాఖ్యానించారు. విద్యుత్తు కొనుగోలు వ్యవహారంలో ప్రభుత్వం భారీగా నిధులు వృథా చేస్తోందని హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తిని పెంచే చర్యలు చేపట్టకుండా బహిరంగ మార్కెట్ లో రోజుకు 80 మిలియన్ యూనిట్ల కరెంటు కొనుగోలు చేస్తోందని ఆయన వెల్లడించారు. ఈ భారీ కొనుగోళ్ల వల్ల ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడుతోందని, ఇది చివరికి సామాన్య వినియోగదారులపై విద్యుత్తు ఛార్జీల రూపంలో పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సొంతంగా విద్యుత్తు ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం ఉన్నప్పటికీ బయటి రాష్ట్రాల నుండి కరెంటు కొనడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. నైనీ, సింగరేణి బ్లాక్ లలో దొరికే అత్యంత నాణ్యమైన బొగ్గును ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ, తెలంగాణ ప్లాంట్లకు నాసిరకమైన బొగ్గును సరఫరా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నాణ్యమైన బొగ్గు ఉంటేనే విద్యుత్తు ఉత్పత్తి సజావుగా సాగుతుందని, కానీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నాసిరకమైన బొగ్గును వాడుతోందని ఆయన ఆరోపించారు. గతంలో ఉన్న విద్యుత్తు పరిస్థితులకు, ఇప్పటి పరిస్థితికి చాలా వ్యత్యాసం ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. సుదీర్ఘకాలం కృషి చేసి రాష్ట్రంలో విద్యుత్తు సమస్యలు లేకుండా చేశామని, ఇప్పుడు ఆ వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్తు కోతలు నివారించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉత్తర తెలంగాణకు ఆకాశమే హద్దు!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఉమ్మడి వరంగల్ ప్రజల చిరకాల స్వప్నమైన మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ ప్రక్రియ ఇప్పుడు వేగవంతమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో జరిపిన కీలక భేటీ సానుకూల ఫలితాలను ఇచ్చింది. ఈ భేటీ ద్వారా ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయాలని ఇరు ప్రభుత్వాలు నిర్ణయించాయి. దశాబ్దాలుగా నలుగుతున్న ఈ అంశంపై ఇప్పుడు స్పష్టమైన కార్యాచరణ మొదలైంది. వరంగల్ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ఈ ఎయిర్‌పోర్టు పునర్జీవం అత్యంత కీలకంగా నిలవనుంది. తెలంగాణ వ్యాప్తంగా రవాణా వ్యవస్థ మెరుగుపరచాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా దీనికి ప్రాధాన్యత పెరిగింది. ఈ విమానాశ్రయం అందుబాటులోకి రావడం వల్ల



ఉత్తర తెలంగాణ ఆర్థిక ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. త్వరలోనే పనులు పూర్తి చేసి సేవలను ప్రజలకు అందించేందుకు అధికార యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోంది. చారిత్రక నేపథ్యం పరిశీలిస్తే మామునూరు విమానాశ్రయానికి దాదాపు తొంభై ఏళ్ల సుదీర్ఘమైన ప్రస్థానం ఉంది. నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలనలో 1930లో వరంగల్ శివార్లలో దీని నిర్మాణం జరిగింది. సుమారు 1,875 ఎకరాల విస్తీర్ణంతో నాటి కాలంలోనే దేశంలోని అత్యంత పెద్ద విమానాశ్రయాలలో ఒకటిగా ఇది పేరుగాంచింది. అప్పట్లో రెండు రన్‌వేలు పైలట్ శిక్షణ కేంద్రం అత్యాధునిక టెర్మినల్ భవనం వంటి వసతులు ఉండటం విశేషం. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటిష్ సైన్యం వ్యూహాత్మకంగా దీనిని వినియోగించుకుంది. 1959లో అప్పటి ప్రధాని నెహ్రూ వరంగల్‌లో రీజినల్ ఇంజినీరింగ్ కాలేజీకి శంకుస్థాపన చేయడానికి ఇదే మార్గంలో విమానంలో వచ్చారు. 1962 భారత్ చైనా యుద్ధ సమయంలోనూ భారత వైమానిక దళం దీనిని రక్షణ అవసరాల కోసం సమర్థవంతంగా ఉపయోగించుకున్న చరిత్ర ఉంది. 1981 తర్వాత ఇక్కడ విమాన సేవలు నిలిచిపోవడంతో కాలక్రమేణా విమానాశ్రయం నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం ఈ ప్రాంగణంలోని కొంత భూమి ఎన్‌సీసీ శిక్షణ కేంద్రంగా మాత్రమే కొనసాగుతోంది. అయితే ఈ విమానాశ్రయం ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం దీనిని ఉడాన్ పథకంలో చేర్చింది. 2023లో రాష్ట్ర మంత్రివర్గం అధికారికంగా విమానాశ్రయ అభివృద్ధికి ఆమోదం తెలియజేయడంతో అడుగులు ముందుకు పడ్డాయి.

# గిరిజన విద్యలో కలకలం... పీటీఏ నిధులపై
# ఆరోపణల దుమారం

- గిరిజన సంక్షేమ శాఖలో ఆర్థిక వ్యవహారాలపై అనుమానాలు... సమగ్ర విచారణకు డిమాండ్
- పీటీఏ నిధుల వినియోగంపై ప్రశ్నలు... నిజానిజాలు తేల్చాలని ప్రజల డిమాండ్
- పీటీఏ నిధులపై పెరుగుతున్న అనుమానాలు.. సమగ్ర విచారణకు డిమాండ్
- గిరిజన విద్యార్థుల సంక్షేమ నిధుల వినియోగంపై ప్రశ్నల వర్షం
- ఆరోపణలు నిజమా..? ప్రజల ముందే వాస్తవాలు వెల్లడించాలని విజ్ఞప్తి
- ప్రభుత్వ నిధులపై ప్రతి రూపాయికి లెక్క చెప్పాల్సిందేనంటున్న తల్లిదండ్రులు
- పారదర్శక విచారణతోనే గిరిజన విద్యపై విశ్వాసం నిలుస్తుందని అభిప్రాయం
- పీటీఏ బిల్లుల వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే ఆరోపణలపై విచారణ కోరుతున్న ప్రజలు
- విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ వద్దు.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- ఆరోపణలు నిజమైతే కఠిన చర్యలు.. అవాస్తవమైతే అధికారికంగా వివరణ ఇవ్వాలని డిమాండ్
- గిరిజన విద్యలో పారదర్శకతే ప్రజల విశ్వాసానికి పునాది అని తల్లిదండ్రుల అభిప్రాయం



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి:**

వేలాది మంది గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోంది. ఆ నిధులు పూర్తిగా విద్యార్థుల ప్రయోజనాలకే వినియోగం కావాలని ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, జిల్లా స్థాయిలో పీటీఏ (పేరెంట్ -టీచర్ అసోసియేషన్) నిధుల నిర్వహణపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పలువురు తల్లిదండ్రులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. వారి వాదన ప్రకారం, గత దాదాపు పదేళ్లుగా డీడీ కార్యాలయంలో అకౌంటెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్‌పై ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన పలు ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పీటీఏ బిల్లుల ఆమోదం, చెల్లింపుల ప్రక్రియలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నప్పటికీ, వాటిపై ఇప్పటివరకు సమగ్ర విచారణ జరగలేదని వారు అంటున్నారు.అలాగే, కొందరు ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లతో కలిసి పీటీఏ నిధులకు సంబంధించిన బిల్లుల వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే ఆరోపణలు కూడా ఉన్నాయని పేర్కొంటున్నారు. ఈ అంశాలపై ప్రజల్లో అనేక సందేహాలు నెలకొన్నాయని, ప్రభుత్వ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. గిరిజన విద్యార్థుల కోసం కేటాయించే ప్రతి రూపాయి వారి విద్య, వసతి, సంక్షేమం కోసం మాత్రమే వినియోగించబడాలని, ఆ నిధులపై ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రజల డబ్బు వినియోగంపై సందేహాలు తలెత్తినప్పుడు వాటిని విస్మరించడం కంటే, స్వతంత్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడం అధికారుల బాధ్యత అని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ లేదా ఇతర సంబంధిత దర్యాప్తు సంస్థల ద్వారా నిష్పాక్షికంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత అధికారులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఒకవేళ ఆరోపణలు నిరాధారమైతే అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలని సూచిస్తున్నారు. గిరిజన విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలవాలంటే ప్రతి ఆర్థిక లావాదేవీ పారదర్శకంగా ఉండాలని, ప్రభుత్వ నిధుల వినియోగంపై పూర్తి జవాబుదారీతనం ఉండాలని తల్లిదండ్రులు, ప్రజాసంఘాల ప్రతినిధులు స్పష్టం చేస్తున్నారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తు ఏ వ్యక్తికన్నా గొప్పదని, అందుకే ఈ ఆరోపణలపై ఆలస్యం చేయకుండా నిష్పాక్షిక విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుంచాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రమాద బాధితులను కాపాడితే రూ.25 వేల ప్రోత్సాహకం



**విశాలభారతి, మెదక్ ప్రతినిధి:** రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించి విలువైన ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పీఎం రాహ్‌వీర్' పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత తొలి *'గోల్డెన్ అవర్'*లో గాయపడిన వ్యక్తిని సమీపంలోని గుర్తింపు పొందిన ఆసుపత్రికి సురక్షితంగా తరలించిన వారికి కేంద్ర ప్రభుత్వం రూ.25 వేల ప్రోత్సాహక నగదు అందజేస్తుందని తెలిపారు. అదేవిధంగా, ప్రమాద బాధితులకు పీఎం రాహ్‌వీర్ పథకం కింద రూ.1.5 లక్షల వరకు లేదా గరిష్టంగా ఏడు రోజుల పాటు ఉచిత క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినట్లు గమనించిన వెంటనే ప్రజలు ఆలస్యం చేయకుండా 112, 100 లేదా 108 నంబర్లకు సమాచారం అందించి, బాధితులను సురక్షితంగా ఆసుపత్రికి తరలించేందుకు సహకరించాలని ఎస్పీ సూచించారు. గాయపడిన వారికి సమయానికి చికిత్స అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు.

# పాల్వంచలో వంట గ్యాస్ భద్రతపై అవగాహన సదస్సు

**ఈ-కేవైసీ తప్పనిసరి.. భద్రతా నిబంధనలు పాటించాలని హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ సూచన**

**భద్రాద్రి ప్రతినిధి :విశాలభారతి**

వంట గ్యాస్ వినియోగంలో నిర్లక్ష్యం ప్రాణాపాయాలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి వినియోగదారుడు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నవభారత్ హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ సూచించారు. బుధవారం పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు వంట గ్యాస్ సురక్షిత వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త గ్యాస్ సిలిండర్ అందుకున్న వెంటనే సీల్ సరిగా ఉందో లేదో, ఎక్స్‌పైరీ తేదీ, లీకేజీలు ఉన్నాయో లేదో తప్పనిసరిగా తనిఖీ చేయాలని తెలిపారు. గ్యాస్ లీకేజీ లేదా ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్‌పీసీఎల్, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు ప్రతి గ్యాస్ వినియోగదారుడు ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలని సూచించారు. అర్హులైన వారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500కే గ్యాస్ సిలిండర్ పొందవచ్చని తెలిపారు. డెలివరీ సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ఈకేవైసీ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ఇంటి వద్ద ఈకేవైసీ చేయించుకోలేని వారు గ్యాస్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చన్నారు. 2022కు ముందు గ్యాస్ కనెక్షన్ తీసుకున్న వారు ఐదేళ్లు దాటిన సురక్షా పైపును తప్పనిసరిగా మార్చుకోవాలని సూచించారు. రూ.190 చెల్లించి కొత్త పైప్ అమర్చడంతో పాటు హెచ్‌పీసీఎల్ రికార్డుల్లో పైప్ వివరాలను నమోదు చేస్తామని తెలిపారు. అలాగే హెచ్‌పీ గ్యాస్ మెకానిక్‌లు ఇంటికి వచ్చి వంటగది భద్రత, గాలి వెలుతురు, రెగ్యులేటర్, సురక్షా పైపు, స్టవ్ పనితీరు తదితర అంశాలను పరిశీలిస్తారని చెప్పారు. ఈ తనిఖీకి రూ.236 సేవా రుసుము ఉంటుందని తెలిపారు. భద్రతా సూచనల మేరకు అవసరమైన మార్పులు చేసుకుంటే గ్యాస్ ప్రమాదాలను నివారించవచ్చన్నారు. నిర్దేశించిన భద్రతా చర్యలు పాటించిన వినియోగదారులకు అనుకోకుండా గ్యాస్ లీకేజీ కారణంగా ప్రమాదం జరిగితే హెచ్‌పీసీఎల్ నిబంధనల ప్రకారం బీమా ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు. ఈకేవైసీ చేయించుకోని వారికి గ్యాస్ సరఫరాలో ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉందని, అలాగే ప్రమాదం జరిగినా సంబంధిత నిబంధనల ప్రకారం సంస్థ బాధ్యత వహించదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీ గ్యాస్ కార్యాలయ సిబ్బంది రాజులపూడి రజిత, నరేష్, డెలివరీ సిబ్బంది సత్యనారాయణ, రాజేష్, దుర్గారావు, చెన్నారావు, వినాయకరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.శంకర్, నాగేశ్వరరావు, గోపాలకృష్ణ, లక్ష్మీనారాయణ, రవీంద్రబాబు, అనురాధ, అంజనాదేవి, సుమతి, తిరుమలరాణి, సంతోష్ కుమార్, అరవింద్ కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎలిఫ్యాడ్లు ఉన్నా ...పనిలో సున్నా...!

- అధికారుల నిర్లక్ష్యానికి పనికిరాకుండా పోయిన హెలిఫ్యాడ్లు
- ఎలిఫ్యాడ్ల వద్ద నిల్వ చేసిన ఇనుప పైపులు
- ప్రత్యామ్నాయ హెలిప్యాడ్ నిర్మాణానికి ఫారెస్ట్ అధికారుల నిరాకరణ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, విశాల భారతి :** అంగట్లో అన్నీ ఉన్నా... అల్లుడి నోట్లో శని ఉందన్న సామెతల తయారైంది మంత్రుల పర్యటనకు మండలంలో నిర్మాణం చేపట్టిన హెలిప్యాడ్ పరిస్థితి. మండలంలో గోదావరి నదిపై కోట్లాది రూపాయల నిర్మాణ వ్యయంతో రైతులకు సాగునీరు కోసం గత ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు పేరుతో ఓం భారీ సాగునీటి ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టింది. ఈ ప్రాజెక్టు పనులను ప్రారంభించే దగ్గర నుండి పనులు జరుగుతున్న తీరుతను పరిశీలించేందుకు ప్రత్యేకంగా సీఎంఓ కార్యాలయం నుండి ఐఏఎస్ అధికారులతో పాటు నీటిపారుదల శాఖ కమిషనర్లు ప్రాజెక్టు పరిశీలన కోసం వచ్చేందుకు వీలుగా సీతారామ పంప్ హౌస్ సమీపంలో రెండు, అమ్మగారిపల్లి సమీపంలోని గోదావరి నది తీరాన ఒకటి, బీజి కొత్తూరు సమీపంలోని ఓ వెంచర్లో మరొకటి ఏకంగా నాలుగు హెలీపాడ్లను లక్షలాది రూపాయలు వ్యయాన్ని ఖర్చు చేసి నిర్మాణం చేపట్టింది. ఈ నాలుగు హెలిఫ్యాడ్ లలో ఏ ఒక్కటి ఉప ముఖ్యమంత్రి రాకకు ఉపయోగపడలేదన్నడంలో అతియేశక్తి లేదు. గత ప్రభుత్వాల హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారైన స్మిత సబర్వాల్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్ షైనీలు అనేక పర్యాయాలు హెలికాప్టర్ల ద్వారా అశ్వాపురం మండలంలో నిర్మాణం జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు పనులను సందర్శించి పనులలో పురోగతిని చూడడంతోపాటు ఇక్కడ ప్రాజెక్టు నిర్మాణ పనులలో ఉన్నటువంటి అధికారులతో అనేక పర్యాయాలు సమావేశాలు కూడా నిర్వహించారు. మరి ఇలాంటి ప్రాజెక్టులు రూపకల్పన చేసిన దగ్గరకు పనులను చూసేందుకు గాని అదనపు పనులు చేపట్టేందుకు గాని ప్రాజెక్టు ద్వారా రైతులకు అందుతున్న ఫలాలను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి నుండి ఉప ముఖ్యమంత్రి, మంత్రులు సందర్శించే అవకాశాలు లేకపోలేదు. అటువంటప్పుడు లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టే ఎలిఫ్యాడ్లను అత్యంత భద్రంగా కాపాడాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉంది. కానీ స్థానికంగా ఉన్న అధికారుల నిర్లక్ష్యం మూలాన లక్షలాది రూపాయలతో నిర్మాణం చేసిన హెలిపాడ్లు వినియోగానికి పనికిరాకుండా ఆ ప్రాంతంలో భారీ పైపులు నిలువ చేస్తుంటే నిర్లక్ష్య ధోరణితో ఉన్న అధికారుల పాత్రను ఏమనాలి..? అధికారులు వ్యవహరించిన తీరుకు నేడు సీతారామ ప్రాజెక్టును సందర్శించేందుకు వస్తున్న ఉప ముఖ్యమంత్రి కి ఇతర మంత్రులకు హెలికాప్టర్ నిలిచేందుకు అనుకూలమైన హెలిఫ్యాడ్ స్థలం లేక బుధవారం సంబంధిత శాఖల అధికారులందరూ మల్లగుల్లాలు పడ్డారు. ఇక మొండికుంట సమీపంలోని ఫారెస్ట్ లో యుద్ధ ప్రాతిపదికన ఓ హెలిప్యాడ్ను నిర్మాణం చేపడదామని వెళ్లిన అధికారులకు చేదు అనుభవం ఎదురైంది. నిర్మాణానికి ముగ్గు పోసి పనులు చేపట్టేందుకు యంత్రాలను కూడా సిద్ధం చేసిన తరువాత ఫారెస్ట్ లో ఓ ఏళ్లనాటి మహావృక్షం అడ్డు రావడంతో దాన్ని నరికేందుకు ఫారెస్ట్ అధికారులు నిరాకరించారు. దీంతో నేడు మండలానికి రానున్న ఉపముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగుకు హెలి ఫ్యాడ్ అనుకూలత లేక మణుగూరులోని ప్రభుత్వ కళాశాల మైదానంలో హెలిఫ్యాడ్ ను అధికారులు సిద్ధం చేశారు.

# ఖబర్దార్ వెంకటనారాయణ దమ్ముంటే ఆధారాలతో నిరూపించు

- ప్రజా కోర్టులో నిజం నిరూపించేందుకు నేను సిద్ధం!
- ప్రజాసేవే నా ధ్యేయం - అసత్య ఆరోపణలకు ప్రజలే సమాధానం చెబుతారు
- ఆరోపణలు కాదు... ఆధారాలు చూపండి – సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**విశాల భారతి :**

కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ గారు..

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,**

ఆదివాసి నాయకుడిని అని చెప్పుకుంటున్న పోలేబోయిన వెంకటనారాయణ తనపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న చౌకబారు రాజకీయమని మండిపడ్డారు. "వెంకటనారాయణ... ఖబర్దార్..! నాపై ఆరోపణలు చేయడం కాదు, దమ్ముంటే వాటిని ఆధారాలతో నిరూపించు. ప్రజల ముందు నిజాలు చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నిరాధార ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూడకు." అని హెచ్చరించారు. "నీకు చాతనైతే నన్ను ఉద్దేశించి మాట్లాడు. మధ్యలో తుడుందెబ్బ పేరును ఎందుకు తీసుకొస్తున్నావు? నేను మాట్లాడింది నీ వ్యక్తిగత వ్యవహారాల గురించి. దానికి తుడుందెబ్బ సంస్థను లాగి రాజకీయాలు చేయడం మానుకో. నీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఒక ఉద్యమ సంస్థ పేరును వాడుకోవడం సరికాదు." అని స్పష్టం చేశారు.అదేవిధంగా, నేను కబ్జాలు, దందాలు చేశానని అంటున్నావు. ఎక్కడ చేశాను? ఎవరి భూమిని కబ్జా చేశాను? పూర్తి ఆధారాలతో ప్రజల ముందు నిరూపించాలని, నేను పశువులను అక్రమంగా తరలించానని ఆరోపిస్తున్నావు. ఎప్పుడు? ఎక్కడ? ఏలా తరలించానో ఆధారాలతో చూపించు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని "నేనే రాజు... నేనే మంత్రి..." అంటూ అరాచకాలు చేశానని అంటున్నావు. మండలంలో నేను ఎక్కడ అరాచకం చేశానో ఒక్క సంఘటన అయినా నిరూపించు. "మూడు ఎకరాల భూమితో 2 కోట్ల విలువైన రెండు ఇళ్లలు ఎలా కట్టావు?" అని ప్రశ్నిస్తున్నావు. అది నువ్వు ఆధారాలతో నిరూపించగలవా? మా కుటుంబం మా తాతల కాలం నుంచే గౌరవప్రదమైన కుటుంబం. నేను కూడా కష్టపడి ఎదిగి, నేడు ప్రతి సంవత్సరం 100 ఎకరాలకు పైగా కౌలుకు వ్యవసాయం చేస్తున్న కౌలు రైతును నేను. మండలంలో ఎవరిని అడిగినా నా కష్టం, నా జీవన విధానం గురించి చెబుతారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిది. నా వాహనంపై సైరన్ ఉందని మాట్లాడుతున్నావు. ఆ సైరన్‌ను చట్టవిరుద్ధంగా నేను ఎక్కడ ఉపయోగించానో ఆధారాలతో నిరూపించు. కేశవరావు ట్రాక్టర్ విషయంలో SI గారి పేరు చెబుతూ మాట్లాడుతున్నావు. నువ్వు చెప్పింది నిజమే అయితే ఆధారాలతో నిరూపించే ధైర్యం ఉందా? మోతె ట్రాక్టర్ విషయంలో నేను బాధితుడి తరపున, వారి ఇంటి దగ్గరే పోలీసు అధికారులతో మాట్లాడాను. దానిని కూడా వక్రీకరించి ప్రచారం చేయడం ఎందుకు? కరకగూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ తరపున ఒక ఆదివాసీ మహిళను ప్రజల ఆశీస్సులతో గెలిపించుకొని,గౌరవ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి నాయకత్వంలో గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తున్నాం. ఇది మండల ప్రజలకు తెలుసు.ప్రభుత్వ భూముల కొనుగోలు -అమ్మకాల పేరుతో రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు డబ్బులు తీసుకున్నానని అంటున్నావు. ఎవరి దగ్గర? ఎప్పుడు? ఎక్కడ తీసుకున్నానో బహిరంగంగా నిరూపించు కలవలనాగారంలో గుడుంబా తయారీదారులకు మద్దతు ఇచ్చి కమిషన్లు తీసుకున్నానని ఆరోపిస్తున్నావు. ఎవరి దగ్గర ఎంత తీసుకున్నానో ఆధారాలతో ప్రజల ముందు చెప్పు. పశువుల DCMలు తరలించడానికి రూ.50 వేల కమిషన్ తీసుకున్నానని అంటున్నావు. దానికి సంబంధించిన ఒక్క ఆధారం అయినా ఉంటే ప్రజల ముందు పెట్టు. నేను ఇసుక దందా చేస్తున్నానని మాట్లాడుతున్నావు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం, సామాన్య ప్రజల అవసరాల కోసం, గ్రామాభివృద్ధి పనుల కోసం నా వాహనాలను వినియోగించడం నేరమా? దానిని ఇసుక దందా అని ప్రజా కోర్టులో నిరూపించే ధైర్యం నీకు ఉందా?

ఉన్న వాస్తవాలు చెప్పినప్పుడే ఉలిక్కిపడుతున్నావు. అందుకే అసత్య ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నావు. కానీ ప్రజలకు నిజాలు తెలుసు. మేము పుట్టి పెరిగింది ఈ ఏజెన్సీలోనే. ప్రజల మధ్యే ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలకు కులమతాలకు అతీతంగా సేవ చేయడమే మా లక్ష్యం. ఆరోపణలు చేయడం చాలా సులువు... కానీ వాటిని ఆధారాలతో నిరూపించడం అంత సులువు కాదు. నాపై చేసిన ప్రతి ఆరోపణకు దమ్ముంటే ఆధారాలతో ప్రజా కోర్టులో నిరూపించండి. నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు మానుకోవాలి. ఒకవేళ ఆరోపణలను నిరూపించలేకపోతే, అదే ప్రజల సాక్షిగా బహిరంగంగా క్షమాపణ చెప్పే ధైర్యం కూడా ఉండాలి." అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ స్పష్టం చేశారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగబండి వెంకటేశ్వర్లు, కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత , అనంతారం ఉప సర్పంచ్ పూజారి వెంకన్న ,మండల నాయకులు అత్తే సారయ్య గారు ,షేక్ రఫీ గారు, బిలపాటి సంపత్ గారు,జాడి శ్రీను గారు,దుర్గం కన్నయ్య గారు,జిమ్మిడి నవీన్ , పోలేబోయిన పాపారావు పోలేబోయిన వెంకట్ గారు,పులి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**విశాల భారతి, నిర్మల్:** నిర్మల్ మండలంలోని డ్యాంగాపూర్ ఎస్‌ఆర్ ప్రైమ్ స్కూల్‌లో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. హరితహారం వంటి కార్యక్రమాలను ప్రజలందరూ భాగస్వామ్యంతో విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రకృతిని కాపాడటంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమాల్, గ్రామ సర్పంచ్ నవీన్, సర్పంచ్‌లు హరీష్, కొండ శ్రీనివాస్, నరేందర్, పట్టణ కౌన్సిలర్లు గంజి రాజు, శ్రీరామోజీ నరేష్, అర్జున్, జింక సూరి, శశాంక్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మంత్రులొస్తున్నారని గుంతలు పూడ్చారు



- ఏళ్లుగా వాహనదారుల నరకం.. ఒక్కరోజులోనే పూడ్చివేత
- తాత్కాలిక మరమ్మతులతో మమ అనిపించిన యంత్రాంగం
- ప్రజల కోసం కాదు.. కేవలం ఫొటోల కోసం!

**మణుగూరు, విశాల భారతి :**

రాష్ట్ర మంత్రుల రాక ఖరారైతే చాలు.. అధికారులు నిద్రలేస్తారు! నెలల తరబడి వాహనదారులకు నరకం చూపిస్తున్న గుంతలను పూడ్చేందుకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తారు. తాజాగా మణుగూరులో మంత్రుల పర్యటన సందర్భంగా అధికారుల తీరు చూస్తుంటే, ప్రజల కోసం కాకుండా, కేవలం మంత్రుల కంట పడకుండా భయం కోసమే ఈ పనులు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జూలై 16న నలుగురు మంత్రులు మణుగూరుకు రానున్నారు. ఈ వార్త తెలియగానే ఏళ్ల తరబడి రోడ్ల దుస్థితిని పట్టించుకోని అధికార యంత్రాంగం ఒక్కసారిగా పరుగులు తీసింది. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా, ఫిర్యాదులు చేసినా మొద్దునిద్ర పోయిన అధికారులు.. ఇప్పుడు మంత్రులు వచ్చి మందలిస్తారనే భయంతో కాంక్రీట్ మిక్సర్లతో గుంతలను కప్పేస్తున్నారు. ప్రజల కష్టాలను పట్టించుకోని అధికారులు, మంత్రుల పర్యటనంటే మాత్రం ఒక్క రోజులోనే రోడ్లను సిద్ధం చేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యులు రోజూ ఈ రోడ్లపైనే ప్రయాణిస్తూ బైక్‌లు జారి పడిపోతున్నా, ఆటోలు,బస్సులు ప్రమాదాలకు గురవుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. కానీ మంత్రులు వస్తున్నారంటే చాలు, యంత్రాలు, సిబ్బందిని దించి హడావుడి చేయడం వెనుక చిత్తశుద్ధి ఏమాత్రం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. “ఇది ప్రజల పట్ల బాధ్యత కాదు, పై అధికారుల తిట్లు, మంత్రుల అసహనం నుంచి తప్పించుకోవడానికి చేస్తున్న నాటకం” అని వాహనదారులు మండిపడుతున్నారు. తాత్కాలిక మరమ్మతులతో ప్రజల కళ్లకు గంతలు కట్టడం మానుకోవాలని, శాశ్వతంగా రోడ్లను బాగు చేసి నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మంత్రులు వస్తున్నప్పుడు మాత్రమే కాకుండా, ప్రతిరోజూ ప్రజాసేవలో ఉండాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేస్తున్నారు. ఇకనైనా నిర్లక్ష్యం వీడకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరిస్తున్నారు.

# గౌలిదొడ్డిలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా గుట్టురట్టు

- 520 బస్తాల బియ్యం, 40 బస్తాల గోధుమలు స్వాధీనం
- ఐదుగురు అరెస్టు.. ఐదు వాహనాలు సీజ్

**సైబరాబాద్ - విశాల భారతి**

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం, గోధుమలను అక్రమంగా సేకరించి బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తున్న ముఠాను గచ్చిబౌలి పోలీసులు ఛేదించారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గౌలిదొడ్డి గ్రామంలో గచ్చిబౌలి పోలీసులు, పౌర సరఫరాల శాఖ, రాష్ట్ర విజిలెన్స్ బృందం సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో భారీగా పీడీఎస్ బియ్యం, గోధుమలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేసి, అక్రమ రవాణాకు వినియోగించిన ఐదు వాహనాలను సీజ్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం.. జూలై 16న అందిన విశ్వసనీయ సమాచారంతో గచ్చిబౌలి పోలీసుల ఆధ్వర్యంలో, సౌరూర్‌నగర్ సర్కిల్ 3 ఏసీఎస్ఓ నేతృత్వంలో గౌలిదొడ్డి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వెనుక ఉన్న ప్రాంగణం, జయభేరి అపార్ట్‌మెంట్ల సమీపంలోని ఖాళీ స్థలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమంగా నిల్వ ఉంచిన భారీ పరిమాణంలో పీడీఎస్ సరుకులు బయటపడ్డాయి.దాడుల్లో కర్ణాటక రిజిస్ట్రేషన్ కలిగిన అశోక్ లేలాండ్ 12 టైర్ల లారీలో సుమారు 520 ప్లాస్టిక్ బస్తాల పీడీఎస్ బియ్యం లోడ్ చేసి ఉన్నట్లు గుర్తించారు. ఒక్కో బస్తా 40 నుంచి 50 కిలోల బరువు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అదే ప్రాంతంలోని మరో ఆవరణలో 40 బస్తాల గోధుమలు నిల్వ ఉంచినట్లు గుర్తించారు. బస్తాలను యాదృచ్ఛికంగా పరిశీలించగా వాటిలో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ (ఎఫ్‌ఆర్‌కే) ఉండటంతో ఇవి తెలంగాణ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసే పీడీఎస్ బియ్యమేనని అధికారులు నిర్ధారించారు.ప్రాథమిక విచారణలో లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు పీడీఎస్ బియ్యం, గోధుమలను కొనుగోలు చేసి వాటిని అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు ఆర్జిస్తున్నట్లు తేలింది. ఈ వ్యవహారంలో పాల్పడిన ఐదుగురిపై తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కంట్రోల్ ఆర్డర్-2016తో పాటు ఇతర సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.దాడుల్లో అక్రమ రవాణాకు ఉపయోగించిన ఐదు వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. వాటిలో కేఏ 56 5397 నంబరు గల అశోక్ లేలాండ్ 12 టైర్ల లారీ, టీజీ 31 టీ 1655 అశోక్ లేలాండ్ ఆటో ట్రాలీ, టీజీ 13 టీ 2369 మహీంద్రా ఆటో, టీఎస్ 08 యూహెచ్ 9222 టాటా ఇంట్రా వీ-30, టీఎస్ 11 యూడీ 4966 అశోక్ లేలాండ్ ఆటో ట్రాలీ ఉన్నాయి.పీడీఎస్ సరుకుల అక్రమ నిల్వ, రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని గచ్చిబౌలి పోలీసులు, పౌర సరఫరాల శాఖ అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా ప్రభుత్వ బియ్యం, గోధుమల అక్రమ రవాణా లేదా నిల్వపై సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



వాహనాన్ని సీజ్ చేసి,నిందితులను అరెస్టు చేసిన గచ్చిబౌలి పోలీసులు

## ఒకే ఇంటి నంబరుపై 79 ఓట్లు

**బాకారం జాగీర్‌లో ఓటర్ల జాబితాపై అనుమానాలు.. సర్పంచ్ వెంకటేష్ గౌడ్**



**మొయినాబాద్, జూలై 16(విశాలభారతి):** మొయినాబాద్ మండలంలోని బాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలో ఓటర్ల జాబితాలో ఒకే ఇంటి నంబరుపై 79 మంది ఓటర్లు నమోదవడం చర్చనీయాంశంగా మారింది. ఇంటి నంబర్ 51పై అసాధారణంగా అధిక సంఖ్యలో ఓటర్లు నమోదు కావడాన్ని గ్రామ సర్పంచ్ వెంకటేష్‌గౌడ్, వార్డు సభ్యులు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్థానికుల సమాచారం ప్రకారం, ఆ ఇంటిలో నివసించే వారి సంఖ్యకు నమోదైన ఓట్ల సంఖ్యకు పొంతన లేదని, అలాగే కొంతమంది ఓటర్లు ప్రస్తుతం ఎన్‌కెపల్లి (యెంకెపల్లి) శివారు ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ, వారి ఓటు హక్కు మాత్రం బాకారం జాగీర్ పరిధిలోనే కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ అంశంపై ఎన్నికల అధికారులు, బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, డూప్లికేట్ లేదా తప్పుగా నమోదైన ఓట్లను సరిచేసి పారదర్శక ఓటర్ల జాబితాను రూపొందించాలని సర్పంచ్ వెంకటేష్ గౌడ్ కోరారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకొని తమ నివాస చిరునామా, ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితా ఖచ్చితత్వం అత్యంత కీలకమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడం మానవ ధర్మం

**7వేల రూపాయలు ఆర్థిక సహాయం.. మేడిపల్లి సర్పంచ్ ముచర్ల సుగుణ సంపత్**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం మానవ ధర్మమని మేడిపల్లి సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ అన్నారు.యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన నాగిళ్ల మైసయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. గురువారం దశదినకర్మ సందర్భంగా మృతుని భార్య రాజమ్మ వారి కుటుంబ పిల్లలను పరామర్శించి, మనోధైర్యాన్నిచ్చి 7వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లోళ్ల గణేష్, నల్లోల్ల చంద్రయ్య ,కొంగల్ల చెన్నైయ్య, మంద శ్రీను,మొరుగు మహేష్‌నర్సింహా, యాదయ్య, జగన్ లు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలి

**ఈ నెల 18న సరూర్‌నగర్‌లో జరిగే సభకు యువత భారీగా తరలిరావాలని మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పిలుపు**



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** ఈ నెల 18న సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర యువజన నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. యూత్ డిక్లరేషన్ పేరుతో విద్యార్థులను, నిరుద్యోగ యువతను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత, విద్యార్థులు ఒక్కటై తమ హక్కుల సాధన కోసం గళమెత్తాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. యువత సమస్యలు, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, విద్యార్థుల సంక్షేమం వంటి అంశాలపై బీఆర్‌ఎస్ యువ సంగ్రామ సదస్సు వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఈ నెల 18న సరూర్‌నగర్‌లో నిర్వహించే యువ సంగ్రామ సదస్సుకు నియోజకవర్గాల వారీగా యువత, విద్యార్థులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కోరారు. యువశక్తిని చాటుతూ తమ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ సభలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## సుభద్ర నగర్‌లో ఎస్‌ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన కళ్లెం నవజీవన్ రెడ్డి

**అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచన**



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని (ఎస్‌ఐఆర్) ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని సుభద్ర నగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ బూత్ ఏజెంట్లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, ఓటరు జాబితా నుంచి పేర్ల తొలగింపు తదితర ప్రక్రియలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని, అవసరమైన పత్రాలతో నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బూత్ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లక్ష్మణ్ స్వామి, బీజేపీ నాయకులు సురేష్, బీజేపీ బూత్ ఏజెంట్లు, కాలనీవాసులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ ఫండ్ పేద మధ్యతరగతి ప్రజలకు అప్పన్న హస్తం

**లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న గ్రామ సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** సీఎంఆర్‌ఎఫ్ ఫండ్ పేద మధ్యతరగతి ప్రజలకు అప్పన్న హస్తమని, గ్రామ సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ అన్నారు. యాచారం మండలం పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో గురువారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో మంతన్ గౌరెల్లి గ్రామ సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు కరంతోతు లాలు తండ్రి గన్న 35 వేల రూపాయలు, సభావట్ మధు తండ్రి సేవా 60 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. లబ్ధిదారులు ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ యాటా శ్రీనివాస్, వార్డు సభ్యులు రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమల్ల యాదయ్య , రాజు , డి సి సి కార్యదర్శి మధుకర్ నాయక్ పాల్గొన్నారు.

## గోల్కొండలో ఘనంగా ఆషాఢ బోనాల ఆరంభం – తొలి బోనం సమర్పణతో వైభవం





**రాజేంద్రనగర్,విశాల భారతి :** భాగ్యనగర్ బోనాల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతిని, బోనాల వైభవాన్ని ప్రతిబింబించే ఆషాఢ బోనాల ఉత్సవాలు చారిత్రాత్మక గోల్కొండ కోటలోని జగదాంబికా మహంకాళి ఆలయంలో తొలి బోనం సమర్పణతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ , రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బోనాలు ఆషాఢ మాసంలో అత్యంత వైభవంగా జరుపుకునే రాష్ట్ర పండుగ అని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా జరిగే బోనాల ఉత్సవాల్లో గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు. 19వ శతాబ్దంలో హైదరాబాద్ జంట నగరాల్లో కలరా, ప్లేగు వంటి అంటువ్యాధులు విస్తరించిన సమయంలో ప్రజలు గ్రామదేవతలను ప్రార్థించి, వ్యాధులు తగ్గిన అనంతరం కృతజ్ఞతగా బోనాలు సమర్పించడం ప్రారంభమైందని వివరించారు. అప్పటి నుండి ఈ సంప్రదాయం నిరంతరంగా కొనసాగుతూ వస్తోందని, బోనాలు కేవలం పూజా కార్యక్రమాలకు మాత్రమే కాకుండా ప్రజల మధ్య ఆత్మీయతను పెంచే సాంస్కృతిక ఉత్సవంగా నిలుస్తాయని అన్నారు. జగదాంబిక మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే అంటువ్యాధులు దూరంగా ఉండి దేశ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు

## వ్యక్తిత్వాన్ని కించపరచడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం



**మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ వెంటనే క్షేమపణలు చెప్పాలని డిమాండ్**

**ఎల్బీనగర్ విశాల భారతి:** ఎల్బీనగర్‌లోని నివాసంలో ఇటీవల యాదాద్రి దేవస్థానం పాలక మండలి సభ్యురాలిగా నియమితులైన ఈశ్వరమ్మ యాదవ్ ని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. ఇటీవల ఆమెపై జరిగిన అనుచిత వ్యాఖ్యలు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలతో ఆమె మనస్తాపానికి గురైన విషయం తెలుసుకున్న శ్రీనివాస్ గౌడ్ ఆమెకు ధైర్యం చెప్పారు. ప్రజాసేవ చేసిన వారిని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని అవమానించే వ్యాఖ్యలు చేయడం, రాజకీయ విభేదాల పేరుతో వ్యక్తిత్వాన్ని కించపరచడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజలకు సేవ చేసిన మహిళా నాయకురాలిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. రాజకీయాల్లో హుందాతనం, పరస్పర గౌరవం పాటించాలని, భిన్నాభిప్రాయాలు ఉన్నా వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలకు తావు ఇవ్వకూడదని సూచించారు. అలాగే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఎవరైనా హింసాత్మక చర్యలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను కోరారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ గౌరవం, భద్రత కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈశ్వరమ్మ యాదవ్ ధైర్యంగా ఉండాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ఆమెకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని శ్రీనివాస్ గౌడ్ భరోసా ఇచ్చారు.

## ఘనంగా హస్తినాపురం బీజేపీ కార్యవర్గ సమావేశం



**ఎస్‌ఐఆర్ విజయవంతానికి ఇంటింటికీ వెళ్లాలని కార్యకర్తలకు సామ రంగారెడ్డి పిలుపు**

**అబ్దుల్లాపూర్‌మెట్,విశాల భారతి :** భారతీయ జనతా పార్టీ హస్తినాపురం డివిజన్ కార్యవర్గ సమావేశం డివిజన్ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమావేశానికి మేడ్చల్ ప్రభారి, బీజేపీ ఎల్‌బీ నగర్ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ఇన్‌చార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్పాల్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత కార్యక్రమాలు, ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్‌ఐఆర్) కార్యక్రమం, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను గుర్తించి ఎస్‌ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. డివిజన్ ఇన్‌చార్జి యశ్పాల్ గౌడ్ మార్గదర్శకత్వంలో డివిజన్ కమిటీ మూడు కీలక తీర్మానాలను సభ ముందుంచగా అవి ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలో 12 సంవత్సరాల సుపరిపాలనపై తీర్మానాన్ని డివిజన్ ప్రధాన కార్యదర్శి గౌనీ వెంకటేష్ గౌడ్ ప్రవేశపెట్టగా కిరణ్ రెడ్డి మద్దతు తెలిపారు. డివిజన్ ప్రజా సమస్యలపై తీర్మానాన్ని ఉపాధ్యక్షుడు పాశం జీవన్ రెడ్డి ప్రవేశపెట్టగా కంది శ్రీనివాస్ రెడ్డి మద్దతు తెలిపారు. రాజకీయ తీర్మానాన్ని ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి ప్రవేశపెట్టగా ఉపాధ్యక్షుడు కాటన్ శేఖర్ గౌడ్ మద్దతు తెలపడంతో సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. జిల్లా కార్యవర్గ సభ్యులు గజ్జల రాజు గౌడ్, బీరం అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ హస్తినాపురం డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేసి ఎస్‌ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకుడు బొగ్గుల మాధవ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు ముందుండాలని, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శి నరేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గజ్జల రాజు గౌడ్, అమరేందర్ రెడ్డి, విజయ శ్రీ చౌదరి, అరుణ మునుకోటియా, మోర్చా అధ్యక్షులు, అధ్యక్షురాళ్లు, శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు, బీఎల్‌ఏ-2 సభ్యులు, కాలనీ కమిటీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గం



**తెలంగాణ గిరిజన సమాఖ్య అబ్దుల్లాపూర్‌మెట్ మండల 2వ మహాసభలో సీపీఐ నేతలు, గిరిజన నాయకుల పిలుపు**

**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** తెలంగాణ గిరిజన సమాఖ్య అబ్దుల్లాపూర్‌మెట్ మండల 2వ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్, మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, తెలంగాణ గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సక్రు నాయక్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ.. గిరిజనుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, విద్య, ఉపాధి, భూమి హక్కులు, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం మరింత చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. గిరిజన సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమాఖ్య మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గిరిజనుల ఐక్యతే వారి అభివృద్ధికి బాటలు వేస్తుందని వారు పేర్కొన్నారు. సభలో గిరిజన సంక్షేమం, హక్కుల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై తీర్మానాలు ఆమోదించారు. ఈ మహాసభలో గిరిజన సమాఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గిరిజన యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతజీవితానికి రక్ష

**నందగిరి వెంకటేష్ ట్రాఫిక్ సిఐ**




**చౌటుప్పల్ విశాల భారతి ;** రహదారి నిబంధనలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారానే ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని చౌటుప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నందగిరి వెంకటేష్ తెలిపారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు గురువారం చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ వెంకటేష్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై పలు కీలక సూచనలు చేశారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని కుటుంబ సభ్యులకు వివరించాలని కోరారు. వయస్సు నిండకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని హెచ్చరించారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు, నడిచేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులంతా ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకుని, తమ ఇళ్లలో, చుట్టుపక్కల వారిని కూడా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్సై , ఆర్ఎస్సై , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు భూముల రీసర్వే,అవగాహన సదస్సు కార్యక్రమం

**రైతులు,భూమి యజమానులు పాల్గొనాలి:మల్లేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి పిట్టంపల్లి**




**చిట్యాల విశాల భారతి ;** మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో నేడు ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ అందే అండాలు రాములు అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా గ్రామంలోని భూములను రీ సర్వే చేయుటకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని పిట్టంపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా మన చిట్యాల మండల పరిధిలో మన పిట్టంపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారని తెలిపారు. సర్వే విధివిధానాలను వివరించడానికి రేపు తహసిల్దార్ మరియు రెవెన్యూ అధికారులు సమావేశంలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. కావున గ్రామ రైతులు, భూమి యజమానులు ఈ సమావేశంలో హాజరు కావలసిందిగా ఈ సందర్భంగా అయిన తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు



**మరిపెడ, విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎలమంచిలి తండాలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వర్షాభావ పరిస్థితుల్లో రైతులు నష్టాలను తగ్గించుకుని లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంటల మార్పిడి, తక్కువ నీటితో సాగయ్యే పంటలు, నీటి వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ పథకాల వినియోగంపై వివరించారు. వర్షపాతం అనిశ్చిత పరిస్థితుల్లో శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అగ్రికల్చర్ విస్తరణ అధికారి చరణ్ ,గ్రామ సర్పంచ్ బద్రు నాయక్, ఉపసర్పంచ్, గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్‌ఐఆర్ ప్రక్రియను వందశాతం పూర్తి చేయాలి

**బీఎల్‌ఏలకు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**ఆత్మకూరు(ఎం), విశాల భారతి:** ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మకూరు (ఎం), గుండాల, మోటకొండూరు మండలాలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ (బీఎల్‌ఏలు)తో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) ప్రక్రియ గ్రామాల్లో వందశాతం పూర్తయ్యేలా ప్రతి బీఎల్‌ఏ చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు నింపని ఓటర్లను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించి ఫారాలను పూర్తి చేయించి బీఎల్‌ఓలకు అందజేయాలని కోరారు. ఓటర్లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎస్‌ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి పూర్తి సహకారం అందించాలని, ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితా సవరణ ప్రక్రియకు దూరం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్‌ఐఆర్ కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయడంలో బీఎల్‌ఏలు కీలక పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, మండలాల బూత్ లెవెల్ ఏజెంట్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో జగన్నాథ రథయాత్రలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

**రాజేంద్రనగర్,విశాల భారతి:** నార్సింగ్ సర్కిల్ పరిధిలోని మై హోమ్ అవతార్ గేటెడ్ కమ్యూనిటీ హాల్‌లో శ్రీ పూరి జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవం నేడు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రథయాత్రలో భారీగా పాల్గొన్న భక్తులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ గారు భక్తిపూర్వకంగా స్వామివారికి నమస్కరించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.



అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగన్నాథ స్వామివారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం సహా అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

అదేవిధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వహణ కమిటీ సభ్యులు ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి శ్రద్ధతో సేవలు అందించారు. ప్రాంతీయ ప్రజలు కూడా ఉత్సాహంగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింతగా అలంకరించారు.

## సీఈఐఆర్ ద్వారా గుర్తించిన 5 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను యజమానులకు అప్పగించిన సుల్తానాబాద్ పోలీసులు

**విశాల భారతి సుల్తానాబాద్;** సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లకు సంబంధించి బాధితులు చేసిన ఫిర్యాదుల మేరకు, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (CEIR) పోర్టల్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గుర్తించిన ఐదు మొబైల్ ఫోన్లను సుల్తానాబాద్ సీఐ రంజిత్ కుమార్, ఎస్ఐ చంద్రకుమార్ ఆయా యజమానులకు అప్పగించారు.ఈ సందర్భంగా సీఐ రంజిత్ కుమార్ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా CEIR పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజలు తమ మొబైల్ ఫోన్ IMEI నంబర్‌ను ముందుగానే భద్రపరచుకోవాలని, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించడంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ అరుణ్‌కుమార్‌ను సీఐ రంజిత్ కుమార్ అభినందించారు.




## ఏలినో ప్రభావం.. రైతులు అప్రమత్తంగా ఉండాలి

- తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే పంటల సాగుపై దృష్టి పెట్టాలి:
- జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు

**పాల్వంచ:విశాలభారతి ;** ఏలినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు సూచించారు. బుధవారం పాల్వంచ మండలంలోని పేట చెరువును సందర్శించిన ఆయన చెరువులోని నీటి నిల్వలు, పరిసర వ్యవసాయ పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ.. పూర్తిగా వర్షాలపై ఆధారపడే పంటలకు బదులుగా తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, వ్యవసాయ శాఖ సూచనలను పాటించడం ద్వారా నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఏలినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, సాగునీటిని పొదుపుగా వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సాగు చేపట్టాలని సూచించారు.రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, ఆధునిక వ్యవసాయ విధానాలపై మార్గదర్శకాలు వ్యవసాయ శాఖ ద్వారా నిరంతరం అందుబాటులో ఉంచుతామని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమం లో మండలం వ్యవసాయ అధికారి శంభో శంకర్ రైతులు,తదితరులు పాల్గొన్నారు




## రూ.14 కోట్లతో ధమ్మపేట ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణానికి నేడు శంకుస్థాపన

- ధమ్మపేట సెంటర్ రూపురేఖలు మారనున్నాయి
- ఎమ్మెల్యే కూనంనేని కృషితో ప్రాజెక్టుకు ఆమోదం

**భద్రాద్రి ప్రతినిధి :విశాలభారతి;** కొత్తగూడెం నియోజకవర్గంలో మరో కీలక మౌలిక వసతుల ప్రాజెక్టు కార్యరూపం దాల్చనుంది. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో పాల్వంచ ధమ్మపేట సెంటర్ నుంచి కుంటినాగులగూడెం వరకు సుమారు 2.5 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల (ఫోర్ లైన్) రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.14 కోట్ల నిధులు మంజూరు చేసింది.ఈ ప్రతిష్ఠాత్మక రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన జరగనుంది. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి పనులను ప్రారంభించనున్నారు.ధమ్మపేట సెంటర్‌లో తరచూ ఏర్పడే ట్రాఫిక్ సమస్యలకు ఈ ఫోర్ లైన్ రహదారి శాశ్వత పరిష్కారంగా మారనుందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా అశ్వారావుపేట వైపు రాకపోకలు సాగించే వాహనదారులకు ప్రయాణం మరింత సులభతరం కానుంది.నియోజకవర్గంలో రోడ్లు, డ్రెయిన్లు, వంతెనలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ ప్రాజెక్టు ఆ దిశలో మరో కీలక అడుగుగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ధమ్మపేట ప్రాంత అభివృద్ధికి ఈ రహదారి నిర్మాణం మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## పదోన్నతి బాధ్యతను మరింత పెంచి సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**విశాల భారతి గోదావరిఖని;** శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే పోలీసు శాఖలో పదోన్నతి పొందిన ప్రతి పోలీసు అధికారిపై బాధ్యత మరింత పెరుగుతుందని, అప్పగించిన విధులను సమర్థవంతంగా, నిజాయితీతో, నిబద్ధతతో నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు.ఏఎస్ఐలుగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన ఎ.సత్తయ్య, పి.వెంకన్న గౌడ్, ఎం.ఎ.హబీబ్ గురువారం పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వారి భుజాలపై పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పదోన్నతి పొందడం ప్రతి ఉద్యోగికి గర్వకారణమని, అయితే దానితో పాటు బాధ్యత కూడా మరింత పెరుగుతుందని అన్నారు.విధుల్లో ఎల్లప్పుడూ నిజాయితీ,క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ ఉన్నతాధికారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.



## ముద్రగడ పద్మనాభం మరణం బాధాకరం

- భద్రాచలం కాపు సంఘం ... అడబాల వెంకటేశ్వరావు
- దూలిపూడి రాంబాబు ... బొడ్డు ఆనంద్
- గ్రంధి మల్లికార్జున .... భౌతిక కాయానికి నివాళులు అర్పించారు

**భద్రాచలం ,విశాల భారతి;** కిర్లంపూడిలోని దివంగత ముద్రగడ పద్మనాభం స్వగృహానికి వెళ్లి, వారి భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ ఆయన సేవలు మరువలేని యని అటువంటి నాయకుడు మరణించడం చాలా బాధాకరమని ఆయన లేని లోటు ఎవరు పూడ్చలేనిదని ఆయన అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ,మంత్రిగా పార్లమెంటు సభ్యులుగా సుదీర్ఘకాలం ప్రజా సేవలు అందించారని ,మంచితనానికి మారుపేరని, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే మృదుస్వభావి ముద్రగడ పద్మనాభం అని వారు గుర్తు చేశారు. కాపునాడు ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని వారు వివరించారు. ఆయన మన మధ్య లేకపోవడం విషాదకరమని సేవ దృక్పథం కలిగిన వ్యక్తి అని అటువంటి వ్యక్తి నూటికి ఒక్కరు ఉంటారని వారు అన్నారు. వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకుల కొరత

**జిల్లాలో 51 ఖాళీలు – బోధనపై తీవ్ర ప్రభావం**

**పాల్వంచ విశాల భారతి:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ అతిథి అధ్యాపకుల (గెస్ట్ లెక్చరర్ల) నియామకంపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత ఇవ్వకపోవడంతో విద్యార్థుల బోధనకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల పరిస్థితి దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. జిల్లాలో మొత్తం ఐదు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉండగా, ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలకు చెందిన సుమారు 840 మంది విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం తరగతులు ఇప్పటికే జూన్ 8 నుంచే ప్రారంభమయ్యాయి. తాజాగా ఈ నెల 6 నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థుల తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. అయితే విద్యార్థులకు బోధించాల్సిన అధ్యాపకులే లేకపోవడంతో తరగతుల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. గత విద్యా సంవత్సరంలో జిల్లాలోని కళాశాలల్లో మొత్తం 96 మంది అధ్యాపకులు పనిచేశారు. అందులో ప్రభుత్వ, కాంట్రాక్టు లెక్చరర్లు కేవలం 34 మంది మాత్రమే ఉండగా, మిగిలిన 62 మంది గెస్ట్ లెక్చరర్లు ఉన్నారు. ఈసారి వారి నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో ప్రస్తుతం కేవలం శాశ్వత, కాంట్రాక్టు అధ్యాపకులతోనే కళాశాలలు కొనసాగుతున్నాయి. దీంతో విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లో బోధన అందించడం కష్టసాధ్యంగా మారింది. జిల్లాలోని కళాశాలల వారీగా ఖాళీలను పరిశీలిస్తే పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 16, కొత్తగూడెం కళాశాలలో 8, భద్రాచలం కళాశాలలో 22, మణుగూరు కళాశాలలో 6, ఇల్లందు కళాశాలలో 5 ఖాళీలు ఉన్నాయి. మొత్తం 51 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది గెస్ట్ లెక్చరర్ల నియామక ప్రక్రియ ఆలస్యమవుతుండడం వల్ల విద్యా సంవత్సరం ప్రారంభంలోనే బోధన దెబ్బతింటోంది. మరోవైపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకుల డిగ్రీ కళాశాలల్లో ఇప్పటికే పనిచేస్తున్న అతిథి అధ్యాపకులనే కొనసాగిస్తుండటంతో అక్కడ బోధనకు ఎలాంటి ఆటంకం ఉండడం లేదు. కానీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మాత్రం ప్రతి సంవత్సరం త్రిసభ్య కమిటీ ద్వారా కొత్తగా ఎంపిక నిర్వహించడం వల్ల అనవసర జాప్యం జరుగుతోందని అధ్యాపక సంఘాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా గెస్ట్ లెక్చరర్లతో 11 నెలల ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ, వాస్తవానికి కేవలం ఏడు నెలలపాటు మాత్రమే తరగతులు నిర్వహించి ఆ మేరకే వేతనాలు చెల్లించడం కూడా విమర్శలకు తావిస్తోంది. దీంతో అధ్యాపకులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో గత విద్యా సంవత్సరంలో విధులు నిర్వహించిన గెస్ట్ లెక్చరర్లనే ఈ ఏడాది కూడా వెంటనే కొనసాగించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెస్ట్ లెక్చరర్ల డాక్టర్ వేము పవన్ కుమార్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తక్షణమే గెస్ట్ లెక్చరర్ల నియామకానికి అనుమతి ఇచ్చి బోధన సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి




**చౌటుప్పల్ విశాల భారతి ;** మున్సిపాలిటీలో రోడ్డు పనులు నత్తనడకన నడుస్తుండడం వల్ల చౌటుప్పల్ వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మండల పార్టీ సిపిఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. రోడ్డు పనులు జాప్యం కావడం వల్ల ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అదేవిధంగా మున్సిపాలిటీలోని వ్యాపారస్తులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.రోడ్డు వెంట ఉండే చిరు వ్యాపారస్తుల వ్యాపారం నడవక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,పిల్లి శంకర్,ఉడత రామలింగం,టంగుటూరి రాములు,బద్దుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండరెడ్లకు ఇందిరమ్మ ఇల్లులు కేటాయించాలి

- ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ ఆధ్వర్యంలో ఐ టి డి ఏ , పి ఒ కి వినతిపత్రం అందించిన కొండరెడ్లు
- సానుకూలంగ స్పందించిన ఐ టి డి ఏ,పిఒ




**భద్రాచలం, విశాల భారతి;** ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండలం , గాండ్లగూడెం కొండరెడ్లు వారి గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఐ టి డి ఏ , పి ఒ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా కొండరెడ్లు మాట్లాడుతూ ... సామాజికంగా , విద్య , ఉద్యోగ రంగాలలో వెనుకబడి అనేక సంవత్సరాలనుండి కనీస సౌకర్యాలు లేకుండా జీవిస్తున్న కొండరెడ్లకు మౌలిక సమస్యలు పరిష్కరించి మాకు న్యాయం చేయలని అన్నారు . కొండరెడ్ల అన్నీ కుటుంబాలకు తక్షణమే ఇందిరమ్మ ఇల్లుల్లు కేటాయించాలి . మౌలిక సమస్యలు అయిన విద్యుత్తు , రహదారులు , తాగునీరు , సాగునీరు అందించాలని డిమాండ్ చేసారు . ఈ విషయంలొ ప్రజా ప్రతినిధులు స్పందించి న్యాయం చేయలని డిమాండ్ చేసారు . ఈ కార్యక్రమంలో ఉప్పిశెట్టి రవిందర్ రెడ్డి , బొల్లి దాసిరెడ్డి ,ఉప్పిశెట్టి మాంగారెడ్డి , గురుగుంట్ల నాగమణి , ,ఉప్పిశెట్టి దుర్గమ్మ , ఉప్పిశెట్టి కన్నపురెడ్డి , పూజారి చిన్నపరెడ్డి , చుక్కమ్మ , జ్యోతి , మంగమ్మ తదితరులు పాల్గొన్నారు .

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు ఆలోచన చేయాలి

- నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్

**కురవి విశాల భారతి:** ఎల్ నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు పై ఆలోచన చేయాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి కోరారు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంన రాజోలు గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన ఆరుతడి పంటల అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణములో వచ్చిన మార్పుల దృష్ట్యా, కనీస వర్షాపాతం లేకపోవడంతో చెరువుల్లో కుంటల్లో నీరు రాకపోవడం, భూగర్భ జలాలు అడుగంటి పోవడం ప్రాజెక్టులలో తగినంత నీరు రానందున, ప్రత్యేకమైన పరిస్థితులు నెలకొన్నందున తప్పనిసరిగా రైతులు వరి సాగును తగ్గించుకొని తక్కువ నీటితో సాగు అయ్యే ఆరుతడి పంటలైన పెసర, కంది, మినుము, జొన్న లాంటి పంటలను సాగు చేయాలని కోరారు. తక్కువ ఖర్చు,రవణా ఇబ్బంది లేకుండా, మొక్కకు నేరుగు చేరడం, ఎక్కువ ఉపయోగం ఉండే నానో యూరియా, నానో డి ఏ పి రైతాంగం వాడి పర్యావరణ పరిరక్షణకు కూడా తొడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, ఇరిగేషన్ ఏఈ కవిత, ఏఈఓ రజినీకాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రోత్సాహం

**మిషన్ టెన్త్ క్లాస్ కార్యక్రమంలో భాగంగా టాపర్ విద్యార్థినికి రూ.1 లక్ష బహుమతి పత్రాల అందజేత**



**పాల్వంచ విశాల భారతి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ ఉపేందర్ తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో విద్యాభ్యాసాన్ని కొనసాగించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 'చదువుకో తెలంగాణ – మిషన్ టెన్త్ క్లాస్' కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని చావాకుల రేణుక లక్ష్మీమణి, కొత్తగూడెం నియోజకవర్గ టాపర్‌గా నిలిచి విశేష ప్రతిభ కనబరిచిన సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ తరఫున రూ.1 లక్ష ప్రోత్సాహక బహుమతికి సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, వారికి సరైన ప్రోత్సాహం అందితే మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ ఉపేందర్‌తో పాటు నవీన్, హనుమంతు, వినోద్, జగదీశ్, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొని విద్యార్థినిని అభినందించారు.

## అంకిరెడ్డిగూడెం సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ పై ఆరోపణల్లో వాస్తవం లేదు

- సీసీ రోడ్లను పరిశీలించి నిర్ధారించిన డిఎల్పిఓ ప్రతాప్ నాయక్గా
- అభివృద్ధికి ప్రజలందరూ తోడుపాటు కావాలి
- సుర్వి మల్లేష్ గౌడ్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు



**చౌటుప్పల్ విశాల భారతి;** మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో డిఎల్పిఓ ప్రతాప్ నాయక్ గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదు మేరకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018నీ సర్పంచ్ ఉల్లంఘిస్తూ సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ.98 లక్షల వ్యయంతో దివిస్ వారి సౌజన్యంతో మంజూరైన సిసి రోడ్ & అండర్ డ్రైనేజ్ పనులు భాగంగా సిసి రోడ్డు నిర్మాణంలో ఆటంకాలు కలుగజేస్తు తమ అనుచరులను ప్రోత్సహిస్తున్నాడని గ్రీవెన్స్ డే లో ఉప సర్పంచ్,పాలకవర్గ సభ్యులు సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు పై బుధవారం రోజున డిఎల్పిఓ అంకిరెడ్డి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుర్వి మల్లేష్‌గౌడ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించిన అనంతరం సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ పై వచ్చిన ఆరోపణలు అవాస్తవం అని ,ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. సిసి రోడ్డు పనులలో ఆటంకాలు కలగకుండా మధ్యలో నుండి 20 ఫీట్లతో కూడిన రోడ్డు నిర్మించుటకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇంటి స్థలాల వారు వారికి ప్రహరీ నిర్మాణాలు, అరుగులు, ర్యాంపులు, మొదలగు కట్టడాలు ఏమైనా ఉన్నచో,ఉన్న స్థలాల కంటే ఎక్కువ ఆక్రమించినట్లయితే గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రతి ఒక్కరి ఇంటి కొలతలు ఉంటవి అట్టి కొలతల ప్రకారం రోడ్డుకు విరువైపులా ఉన్నప్రతి ఇంటికి నోటీసులు కార్యదర్శి ద్వారా ఇప్పించడం జరుగుతుంది. రోడ్ల పైన అక్రమంగా నిర్మాణాలు చేపడితే కచ్చితంగా తొలగిస్తాం అని తెలియజేశారు. తదనంతరం సర్పంచ్ సుర్వి మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ.. 20ఫీట్ల రోడ్డుకు ఇరుపక్కల ఉన్న ఖాళీస్థలాలలో గ్రామపంచాయతీ నిధుల ద్వార పూర్తి రోడ్డు నిర్మిస్తామని తెలియజేశారు.గ్రామ ప్రజలు అభివృద్ధిలో భాగంగా చేసే పనులకు సహకరించాలని గ్రామ అభివృద్ధికి తోడ్పాటు కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేసినారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

- పెద్దమ్మ గుడి వద్ద డివైడర్ల మరమ్మత్తులు.. రంగంలోకి దిగిన పాల్వంచ రూరల్ పోలీసులు
- వాహనాదరులు తప్పకుండ ట్రాఫిక్ నియమాలు పరించాలి : ఎస్సై సురేష్

**పాల్వంచ:విశాలభారతి ;** పాల్వంచ మండలంలోని పెద్దమ్మ గుడి సమీపంలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రమాదాల నివారణలో భాగంగా పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో బ్లూ కోర్ట్ సిబ్బందితో కలిసి దెబ్బతిన్న రోడ్డు డివైడర్లకు మరమ్మత్తులు చేపట్టారు.పెద్దమ్మ గుడి వద్ద నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, ప్రధాన రహదారిపై డివైడర్లు అనేక చోట్ల దెబ్బతినడంతో ద్విచక్ర వాహనదారులు తప్పుదారిలో ప్రయాణించి ప్రమాదాలకు గురవుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రిఫ్లెక్టర్లు లేకపోవడంతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో దెబ్బతిన్న డివైడర్లను మరమ్మత్తు చేయడంతో పాటు కొత్త రిఫ్లెక్టర్లు, హెచ్చరిక సైన్‌బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పాల్వంచ రూరల్ ఎస్సై మాట్లాడుతూ, ఈ రహదారిపై ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు డివైడర్లను మరమ్మత్తు చేస్తున్నాం. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. హెల్మెట్ ధరించి ప్రయాణించాలి. అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. స్థానికులు, పెద్దమ్మ గుడికి వచ్చే భక్తులు పోలీసుల ఈ చర్యలను అభినందించారు.



# మంత్రుల పర్యటన బోసిగా..మణుగూరులో సందడే కరువు

- **ఉప ముఖ్యమంత్రి వచ్చినా కనీసం తోరణాలు కూడా కట్టని అధికార పార్టీ**
- **ఇదే బీఆర్ఎస్,బీజేపీ పార్టీ వాళ్ళైతే వేరే లెవెల్ ఉండేదని ప్రజల విమర్శలు**
- **సప్పగా ముగిసిన పర్యటన.. విమర్శల వెల్లువ**





**మణుగూరు, విశాల భారతి :** మణుగూరు మండలంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించినా ఆ ప్రభావం స్థానికంగా ఎక్కడా కనిపించలేదని తెలుస్తుంది. అత్యున్నత స్థాయి నేతలు వస్తున్నా మణుగూరు మండలంలో కనీస సందడి కూడా లేకపోవడం ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఊరంతా బోసిగా ఉండడం,ఎక్కడా తోరణాలు, స్వాగత తోరణాలు,బ్యానర్లు లేకపోవడంతో "ఉప ముఖ్యమంత్రి వస్తున్నా ఇంత నిర్లక్ష్యమా" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అధికార పార్టీ నాయకులు,కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించక పోవడం,ఏర్పాట్లలో అలసత్వం స్పష్టంగా కనిపిస్తోంది.మొత్తం మండలంలో అక్కడక్కడ కేవలం 10 నుంచి 15 ఫ్లెక్సీలు మాత్రమే ఏర్పాటు చేయడం గమనార్హం.రాష్ట్రానికి రెండో అతి పెద్ద నేత,ఇద్దరు కీలక మంత్రులు వస్తుంటే ఇంత చిన్నచూపా..? వారికి కనీస విలువ కూడా లేదా..? అని ప్రజలు నేరుగా ప్రశ్నిస్తున్నారు. మంత్రులు వచ్చినట్లు గ్రామాల్లో ఎలాంటి హడావుడి,ప్రచారం లేకపోవడంతో సామాన్య ప్రజలకు కూడా పర్యటన విషయం ఆలస్యంగా తెలిసిందని చర్చించుకుంటున్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ లేదా ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ పార్టీ అధికారంలో ఉంటే ఇలాంటి మంత్రుల పర్యటనలు పండగలా జరిగేవని ప్రజలు పోల్చి చెబుతున్నారు.అప్పుడు ఊరంతా తోరణాలతో, బ్యానర్లతో,డప్పులతో సందడిగా ఉండేదని కబుర్లు చేస్తున్నారు.నాయకులు,కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి స్వాగతం పలికేవారని అంటున్నారు.ఇప్పుడు అధికార పార్టీకి ఆ స్థాయి కూడా లేదా..?" అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికార పార్టీ నాయకత్వంలో సమన్వయ లోపం,స్థానిక ఎమ్మెల్యే ఉదాసీనత వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మొత్తంగా ముగ్గురు మంత్రుల పర్యటన సప్పగా, నామమాత్రంగా ముగిసిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు లేకపోవడం,స్థానిక సమస్యలపై చర్చ లేకపోవడంతో ఈ పర్యటనకు పెద్దగా ప్రాధాన్యత లేకుండా పోయిందని చర్చ స్థానికుల్లో మొదలైంది.పై నుంచి వచ్చే పెద్దలకు గౌరవం ఇవ్వలేని పార్టీ,కింద ఉన్న ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తుందని ఇప్పుడు మణుగూరు ప్రజల ప్రధాన ప్రశ్నగా మారింది. అధికార పార్టీ తీరుపై సర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతోంది.మొత్తంగా మంత్రులు వచ్చినట్టే లేదని మంత్రుల పర్యటన ప్రజల్లో ఎలాంటి ఆసక్తిని కలిగించలేకపోయిందని తెలుస్తోంది.

# మియాపూర్‌లో డెలివరీ బాయ్‌పై దాడి

- **పాత నేరస్థుడు అరెస్ట్**





**నిందితుడు అభిషేక్‌ను అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులు**

**సైబరాబాద్ విశాల భారతి ;** జెప్టో డెలివరీ బాయ్‌పై దాడి చేసి నగదు దోచుకున్న కేసులో మియాపూర్ పోలీసులు వేగంగా స్పందించి ప్రధాన నిందితుడిని కటకటాల వెనక్కి నెట్టారు. ఈ నెల 13న అర్ధరాత్రి వేళ గోపాల్‌రావు నగర్‌లో ఆర్డర్ డెలివరీ చేయడానికి వెళ్తున్న ఓ యువకుడిని ఇద్దరు దుండగులు అడ్డుకున్నారు. అతడిపై దాడి చేసి, బలవంతంగా బ్యాంకు ఖాతా నుంచి రూ.900 ఆన్‌లైన్ బదిలీ చేయించుకోవడమే కాకుండా, రూ.5 వేల నగదును కూడా లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన మియాపూర్ పోలీసులు.. సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ దర్యాప్తులో నిందితుడు మియాపూర్ న్యూ కాలనీలో నివాసం ఉండే బసోడి అభిషేక్‌గా గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ.400 నగదును స్వాధీనం చేసుకోగా, పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు.పోలీసుల విచారణలో నిందితుడు అభిషేక్‌కు పాత నేరాల చరిత్ర ఉన్నట్లు తేలింది. జల్సాలకు అలవాటుపడి, సులభంగా డబ్బు సంపాదించడమే లక్ష్యంగా రాత్రివేళల్లో ఒంటరిగా తిరిగే వారిని ఇతడు టార్గెట్ చేస్తుంటాడు. ఇప్పటికే మియాపూర్, మధురానగర్, జూబ్లీహిల్స్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇతనిపై పలు దొంగతనం, దోపిడీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో.. రాత్రి సమయాల్లో నిర్మానుష్య ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# శేరిలింగంపల్లిలో సర్ పనులపై ఈఆర్వో అమిత్ తనిఖీ



**ఎస్ ఐ ఆర్ పురోగతిపై ఈఆర్వో నారాయణ్ అమిత్ తనిఖీ**

**సైబరాబాద్ విశాల భారతి ;** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సర్ పనుల పురోగతిని గురువారం ఈఆర్వో నారాయణ్ అమిత్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాయదుర్గం, రెయిన్‌బో కాలనీ, మస్జిద్ బండ, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, కొండాపూర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి నోడల్ అధికారులు, సూపర్‌వైజర్లకు పలు సూచనలు చేశారు.సేకరించిన దరఖాస్తులను అదే రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసి పెండింగ్ లేకుండా చూడాలని, ఓటరు జాబితాను డూప్లికేట్, తప్పుడు నమోదులు లేకుండా పూర్తిగా స్వచ్ఛంగా రూపొందించాలని ఆదేశించారు. ప్రజలకు సర్ ప్రాధాన్యతను వివరించి అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా సర్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# గోల్కొండ బోనాల ఉత్సవాలకు హిమాయత్‌నగర్ కుమ్మరి శాలివాహన సంఘం తరలింపు

**అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు**



**మొయినాబాద్, జూలై 16(విశాలభారతి):** తెలంగాణలో అత్యంత వైభవంగా నిర్వహించే గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాల ఉత్సవాలకు మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు గురువారం పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. గ్రామ అధ్యక్షుడు కుమ్మరి వినోద్ శాలివాహన ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు, మహిళలతో కలిసి అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరి వినోద్ శాలివాహన మాట్లాడుతూ, గోల్కొండ బోనాల ఉత్సవాల్లో తొలి బోనం సమర్పించే సంప్రదాయం కుమ్మరి వర్గానికి దక్కడం గర్వకారణమని అన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందన్నారు. మొదటి బోనం సమర్పించే సంప్రదాయానికి గుర్తింపుగా కుమ్మరి వర్గానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం, నిధులు కేటాయిస్తే బోనాల ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీలో మహారాష్ట్ర అధికారుల స్టడీ విజిట్ ప్రారంభం





**రాజేంద్రనగర్,విశాల భారతి :** పోలీస్ శిక్షణలో ఉత్తమ పద్ధతులను పరస్పరం అధ్యయనం చేసి పంచుకోవాలనే లక్ష్యంతో మహారాష్ట్ర పోలీస్ అకాడమీ (నాసిక్) అధికారుల బృందం మూడు రోజుల స్టడీ విజిట్ కోసం ఆర్ బివిఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీని సందర్శించింది. డీఎస్పీ సంతోష్ గాయకే నాయకత్వంలోని ఈ బృందం జూలై 16 నుండి 18 వరకు అకాడమీలో పర్యటించనుంది. ఈ సందర్భంగా బృందం అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. తెలంగాణ పోలీస్ అకాడమీలో ప్రొబేషనరీ డీఎస్పీలు, సబ్ఇన్‌స్పెక్టర్లకు అందిస్తున్న ఔట్‌డోర్ శిక్షణ, ట్రైనింగ్ కరికులం, సిలబస్, శిక్షణా విధానాలు మరియు అమలు విధానాన్ని అధికారులు సమగ్రంగా అధ్యయనం చేశారు. ఈ ఉత్తమ పద్ధతులను మహారాష్ట్రలో అమలు చేయాలనే ఉద్దేశంతో ఈ పర్యటన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు కార్యక్రమాలు అకాడమీ ఔట్‌డోర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జరిగాయి. డీఎస్పీ కృష్ణ లైజన్ అధికారిగా వ్యవహరించి బృందానికి వివిధ విభాగాల సందర్శనకు సమన్వయం చేశారు. ఉదయం మార్నింగ్ పరేడ్‌ను పరిశీలించిన అధికారులు ట్రైనీల క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, శిక్షణా ప్రమాణాలను ఆసక్తిగా గమనించారు. ముఖ్యంగా శిక్షణ సమయంలో గాయాలు నివారించేందుకు అనుసరిస్తున్న ఆధునిక భద్రతా పద్ధతులను ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం అకాడమీ డా. హ్యాంకిన్స్ మ్యూజియంను సందర్శించిన బృందం పోలీసు దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్, ఫోరెన్సిక్ మెడిసిన్, క్రైమ్ సీన్ మేనేజ్‌మెంట్, బాంబ్ డిటెక్షన్ & డిస్పోజల్ విభాగాలను పరిశీలించి ప్రశంసలు వ్యక్తం చేసింది. సాయంత్రం యూనిట్ హాస్పిటల్‌ను సందర్శించిన అధికారులు వైద్యాధికారి డాక్టర్ రమాదేవితో సమావేశమై ట్రైనీల ఆరోగ్య పర్యవేక్షణ, మెడికల్ పరీక్షలు, రికార్డుల నిర్వహణ, ఎస్ఓపి పిల అమలు విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు. ట్రైనీల ఆరోగ్య భద్రతకు అకాడమీ ఇస్తున్న ప్రాధాన్యతను వారు అభినందించారు. ఇక ఫైరింగ్ రేంజ్‌లు, క్రీడాభవన్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, స్విమ్మింగ్ పూల్, పరేడ్ గ్రౌండ్స్ వంటి సదుపాయాలను సందర్శించిన అధికారులు అకాడమీలో ఉన్న ఆధునిక మౌలిక వసతులు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణా వ్యవస్థను ప్రశంసించారు. తెలంగాణ పోలీస్ అకాడమీ అమలు చేస్తున్న సమగ్ర శిక్షణా మోడల్ దేశంలోని ఇతర పోలీస్ శిక్షణా సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోందని మహారాష్ట్ర పోలీస్ అకాడమీ అధికారులు పేర్కొన్నారు. ఈ స్టడీ విజిట్‌లో డీఎస్పీ కృష్ణ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నహేర్, రామకృష్ణ తదితరులు బృందానికి అకాడమీ విభాగాలను పరిచయం చేసి శిక్షణా అంశాలను వివరించారు. మూడు రోజులపాటు కొనసాగనున్న ఈ పర్యటనలో తెలంగాణ పోలీస్ అకాడమీ ఉత్తమ పద్ధతులను మహారాష్ట్ర బృందం సమగ్రంగా అధ్యయనం చేయనుంది.

# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో మెదక్‌కు కాంస్య పతకం

**రెజ్లింగ్‌లో రాణించిన కానిస్టేబుల్ రమేష్‌కు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అభినందనలు**



**విశాల భారతి, మెదక్ ప్రతినిధి:** 5వ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో రెజ్లింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించి మెదక్ జిల్లా పోలీసు శాఖకు కీర్తి తీసుకొచ్చిన కానిస్టేబుల్ రమేష్‌ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ రమేష్‌కు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో సమర్థవంతంగా పనిచేస్తూనే క్రీడల్లోనూ ప్రతిభ కనబరచి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరింత ప్రతిభ కనబరిచి మెదక్ జిల్లా పోలీసు శాఖకు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శైలేందర్, రామకృష్ణతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ విద్యుత్, స్కూల్ భవనం కూల్చివేతకు సర్పంచ్ అడ్డంకులు

- **ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి**
- **మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య డిమాండ్**



**మునగాల, విశాలభారతి:** కలకోవ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి.. గ్రామంలో ప్రజా సమస్యల మీద, ప్రజల యొక్క మౌలిక వసతులపై అవగాహన లేని సర్పంచ్ వ్యవహరిస్తున్న తీరుపై ప్రజాపోరాటానికి సిద్ధం కావాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య పిలుపునిచ్చారు. సర్పంచ్‌కు సమస్యల పరిష్కారం చేతకాకపోవడం వల్లే తాను 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేసి, ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తాను ప్రజా సమస్యలను పరిష్కరిస్తుంటే, సర్పంచ్ తన పదవిని అడ్డుపెట్టుకొని అధికారులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మండవ చంద్రయ్య ఆరోపించారు. లబ్ధిదారుల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన కరెంటు సమస్యపై స్పందించి, హౌసింగ్ పీడీ, కలెక్టర్ గారు అప్రూవల్ ఎందుకు ఇచ్చారని సర్పంచ్ ప్రశ్నిస్తూ అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. అలాగే గ్రామంలో పాతబడిన ప్రైమరీ స్కూల్ భవనం కూల్చివేతకు (డిస్మెంటల్) పర్మిషన్ ఇవ్వకుండా, వీధి దీపాల కరెంటు బల్బులు వేయించకుండా సర్పంచ్ అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రజా సమస్యలన్నింటిపై రాబోయే మంగళవారం రోజు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన దీక్ష చేపట్టనున్నట్లు ప్రజల తరఫున పోరాట కార్యక్రమంలో భాగంగా ప్రకటించారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మండవ చంద్రయ్య డిమాండ్ చేశారు.

# సర్కార్ దావాఖానను సమగ్ర సర్వే పరిశీలన

- **అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ**
- **ఓపి చూడడానికి ఇబ్బందికరంగా ఉంది**
- **మౌలిక సదుపాయాలు లేవు**
- **పేషెంట్లకు సరైన వైద్యం అందించలేకపోతున్నాం డాక్టర్లు**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గవర్నమెంట్ దావఖానను అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సమగ్ర సర్వే చేశారు.గవర్నమెంట్ హాస్పిటల్ కూలగొట్టిన తర్వాత కొత్త బిల్డింగ్ అయ్యేవరకు ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఆఫీసులో దావఖాన కొనసాగుతుంది. మున్సిపల్ ఆఫీసులో ఓపి చూడడానికి ఇబ్బందికరంగా ఉందని బాత్రూములు సరిగా లేవు. పరికరాలు సరిగా లేక పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారు. పదిమంది డాక్టర్లు 6 మంది నర్సులు ముగ్గురు అటెండర్లు ఒక సూపరింటెంట్ ల్యాబ్ ఇద్దరు ఫార్మసీ ఒకరు టోటల్ 24 మంది ఉన్న పేషెంట్లకు సరైన వైద్యం అందించలేకపోతున్నామని ఇక్కడ చాలా ఇబ్బందికరంగా ఉందని డాక్టర్లు నర్సులు పేషెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద తుండ్ల (తులేకుర్దు) గ్రామానికి చెందిన వ్యక్తికి పాము కరవడంతో ప్రాథమిక చికిత్స చేసి హైదరాబాదులో ఉన్న పెద్ద ఆస్పత్రికి పంపించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు మంకాల విజయమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు దేవరకొండ ఇందిరా, జిల్లా కమిటీ సభ్యులు సెప్పి, ఉనిసా బేగం,పెద్ద తుండ్ల మహిళా సంఘం గ్రామ కార్యదర్శి ఆదర్ల భూదేవి తదితరులు పాల్గొని సర్వే చేశారు. వెంటనే కొత్త బిల్డింగ్ పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రూ.2.60 కోట్లతో ఆలేరు కచ్చా కాలువలకు శాశ్వత పరిష్కారం



**సీసీ డ్రైనేజీల నిర్మాణ పనులు వేగవంతం**

**ఆలేరు, విశాల భారతి:** పట్టణంలో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఆలేరు మున్సిపాలిటీ కీలక చర్యలు చేపట్టింది. రూ.2.60 కోట్ల వ్యయంతో కచ్చా కాలువలను సీసీ కాలువలుగా మార్చే పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బి. జన బాలమణి భాస్కర్ తెలిపారు. గురువారం చైర్‌పర్సన్ బి. జన బాలమణి భాస్కర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు కలిసి కాలువల నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించిన వారు నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యమని తెలిపారు. గతంలో కచ్చా కాలువల కారణంగా వర్షపు నీరు నిల్వ ఉండి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని పేర్కొన్నారు. ప్రస్తుతం చేపడుతున్న సీసీ కాలువల నిర్మాణంతో వర్షపు నీటి పారుదల వ్యవస్థ మెరుగుపడి డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య సదుపాయాల విస్తరణకు మున్సిపాలిటీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల సహకారంతో ఆలేరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ మరియమ్మ మార్క్, తొమ్మిదో వార్డు కౌన్సిలర్ నర్సయ్య ఆంజనేయులు, పదో వార్డు కౌన్సిలర్లు మల్లెల శ్రీకాంత్, సరిత, 11వ వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్ కుమార్, 12వ వార్డు కౌన్సిలర్ జెట్టి సిద్ధిరు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర

- **పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**జగన్నాథ స్వామి రథయాత్రలో పాల్గొన్న పిఎసి చైర్మన్ గాంధీ**

**సైబరాబాద్ విశాల భారతి ;** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల నుండి గోపన్‌పల్లి వరకు ఇస్కాన్ సైబరాబాద్ హరే రామ హరే కృష్ణ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర వైభవంగా జరిగింది. ఈ యాత్రలో ఇస్కాన్ ప్రతినిధులతో కలిసి గౌరవ పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఇస్కాన్ రథయాత్ర జగన్నాథ, బలరామ, సుభద్రల పూజల కోసం నిర్వహించే అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక ఉత్సవమని తెలిపారు. అలంకరించిన భారీ రథాలను భక్తులు లాగుతూ భజనలు, సంకీర్తనలు చేయడం ఈ వేడుక ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ పవిత్ర దినాన విశ్వనాథుడు ఆలయం నుంచి బయటకు వచ్చి కుల, మత భేదం లేకుండా అందరిపై ఆశీస్సులు కురిపిస్తారని అన్నారు. రథాన్ని లాగడం అనేది భగవంతుడిని మన జీవితాల్లోకి ఆహ్వానించే హృదయపూర్వక కోరికకు సంకేతమని గాంధీ వివరించారు. భక్తులు భక్తితో రథాన్ని లాగుతూ అడ్డంకులు తొలగించి, హృదయాలను పవిత్రపరచి కృష్ణభక్తిలో స్థిరపడాలని కోరుకుంటారని చెప్పారు. భగవంతుడు తన భక్తుల ప్రేమను స్వీకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాడని రథయాత్ర మనకు గుర్తు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, దూబే, అనిల్, ప్రభాకర్ రెడ్డి తో పాటు ఇస్కాన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భజనలు, నామస్మరణతో వాతావరణం భక్తిమయంగా మారింది.

# దేవాలయాల్లో నేడు దివ్య వ్యర్థాల సేకరణ ప్రత్యేక కార్యక్రమం

- **సీఎంసీ ఆధ్వర్యంలో ఐదు ప్రధాన ఆలయాల్లో నిర్వహణ**



**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. శ్రీజన**

**సైబరాబాద్ విశాల భారతి;** పర్యావరణ పరిరక్షణతో పాటు పూజా వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు ప్రోత్సాహం కల్పించే ఉద్దేశంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8.30 నుంచి 11 గంటల వరకు కార్పొరేషన్ పరిధిలోని ఐదు ప్రధాన దేవాలయాల్లో దివ్య వ్యర్థాల సేకరణ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. సీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.దేవాలయాల్లో ఉత్పత్తి అయ్యే పూలు, ఆకులు, కొబ్బరి చిప్పలు, ఇతర పూజా సామగ్రిని శాస్త్రీయంగా సేకరించి వేరు చేయడంతో పాటు అధీకృత రీసైక్లింగ్ సంస్థల ద్వారా పర్యావరణ హితంగా ప్రాసెస్ చేయనున్నారు. దీంతో కాలుష్యం తగ్గడంతో పాటు పూజా వ్యర్థాల సుస్థిర నిర్వహణకు ప్రోత్సాహం లభించనుంది.ఈ కార్యక్రమం కొండాపూర్ వైట్‌ఫీల్డ్స్‌లోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం, నిజాంపేట్ సెవెన్ హిల్స్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, కొంపల్లి శివాలయం, ప్రగతి నగర్‌లోని సాయిబాబా దేవాలయం, మేడ్చల్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో నిర్వహించనున్నారు. దేవాలయాల నిర్వహణ కమిటీలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సేవకులు, భక్తులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రమైన, హరితమయమైన సైబరాబాద్ నిర్మాణానికి సహకరించాలని సీఎంసీ కమిషనర్ జి. శ్రీజన విజ్ఞప్తి చేశారు.

# బీసీ హక్కుల సాధన కోసం పోరాటం చేయాలె

**ఎంపీ ఆర్ కృష్ణయ్య..**

ముషీరాబాద్, విశాల భారతి: దశాబ్దాలుగా బీసీ వర్గాలు అణిచివేతకు గురవుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ తంగళ్ళపల్లి కమలాకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయకుండా యధా విధంగా అమలు చేయాలని కోరారు. యువజన సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ తంగళ్ళపల్లి కమలాకర్ తన జన్మదినం సందర్భంగా ఆర్.కృష్ణయ్య ఆశీస్సులు తీసుకొని మాట్లాడారు. బీసీలకు సాధన కోసం ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో పోరాడుతామని తెలిపారు. ఈ సమావేశంలో అరుణ్ శివాలయం, అనంతయ్య, పృధ్వి గౌడ్, రాజనేత, ప్రవీణ్, ప్రియదర్శిని, బలరాం, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను

# ప్రతి ఎకరాకు అందజేస్తాం

**ప్రాజెక్టు పనులను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, విశాల భారతి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సీతమ్మసాగర్ బ్యారేజ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్ వద్ద నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం నీటిపారుదల శాఖ అధికారులు మ్యాప్‌లు, సాంకేతిక నమూనాల ద్వారా బ్యారేజ్, పంప్‌హౌస్‌లు, కాలువలు, విద్యుత్ అనుసంధానం, పంపింగ్ వ్యవస్థ, ఆయకట్టు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలిన పనులు, అవసరమైన నిధులు తదితర అంశాలను మంత్రులకు వివరించారు.

**సీతారామ ప్రాజెక్టును నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అత్యంత కీలకమైన సాగునీటి ప్రాజెక్టు అని అన్నారు . ఇప్పటికే ప్రాజెక్టుపై గణనీయమైన ప్రజాధనం వ్యయమైనందున మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఇరిగేషన్ రంగంపై గతంలో సుమారు రూ.1.81 లక్షల కోట్లకు పైగా వ్యయం జరిగినప్పటికీ అనేక ప్రాజెక్టులు ఇంకా వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై సుమారు రూ.27,500 కోట్లు వ్యయం జరిగినట్లు తెలిపారు . ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలకు సంబంధించి జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ (ఎన్ డి ఎస్ ఏ), కేంద్ర జల సంఘం (సి డబ్ల్యూ సి) సూచనల మేరకు సాంకేతిక పరీక్షలు, భూగర్భ పరిశీలనలు, నిర్మాణ భద్రతా అధ్యయనాలు కొనసాగుతున్నాయని తెలిపారు. నిపుణుల నివేదికల ఆధారంగా అవసరమైన పునరుద్ధరణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు . ప్రజల భద్రత, నిర్మాణ నాణ్యత, నీటి నిల్వ సామర్థ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని నిర్ణయాలు శాస్త్రీయ ప్రమాణాల ఆధారంగానే తీసుకుంటున్నామని వివరించారు. సీతారామ ప్రాజెక్టులోని పంప్‌హౌస్‌లు, బ్యారేజ్, కాలువలు, విద్యుత్ అనుసంధానం, పంపింగ్ వ్యవస్థల నిర్మాణాన్ని వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలలో రికార్డు స్థాయిలో వరి ధాన్యం పండించి రైతుల ఖాతాల్లో రూ.80 వేల కోట్లకు పైగా రైతులకు నేరుగా జమ చేసినట్లు తెలిపారు . ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ముందంజలో నిలిచిందన్నారు. సీతమ్మసాగర్-సీతారామ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత సుమారు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ పై ఉన్న న్యాయపరమైన చిక్కులను పరిష్కరించుకొని త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసి జిల్లాలో గోదావరి జలాలను వినియోగించే విధంగా అదే విధంగా ఇల్లందు నియోజకవర్గంలో కూడా నీరు అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు.

## గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గోదావరి నదిలో ప్రవహిస్తున్న నీటిని సాధ్యమైనంత మేర పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో గ్రావిటీ ద్వారా, అవసరమైన చోట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని తరలించేలా ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో రాజీవ్ సాగర్ ప్రాజెక్టు రూ.1,640 కోట్లతో రెండు లక్షల ఎకరాలకు, ఇందిరా సాగర్ ప్రాజెక్టు రూ.1,680 కోట్లతో మరో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించబడినట్లు తెలిపారు. మొత్తం సుమారు రూ.3,500 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రణాళిక రూపొందించబడిందన్నారు. రాష్ట్ర విభజనకు ముందు ఈ రెండు ప్రాజెక్టులపై సుమారు రూ.2,000 కోట్ల వరకు వ్యయం జరిగిందని, మిగిలిన పనులకు సుమారు రూ.1,505 కోట్లు అవసరమయ్యే పరిస్థితి ఉండేదన్నారు. అనంతర కాలంలో ప్రాజెక్టు పునఃరూపకల్పనతో అంచనా వ్యయం సుమారు రూ.24 వేల కోట్లకు పెరిగిందని, ఇప్పటికే రూ.7,500-8,000 కోట్ల వరకు వ్యయం జరిగినట్లు వివరించారు. ప్రస్తుతం భారీ ప్రజాధనం ఇప్పటికే వ్యయమైనందున మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీతమ్మసాగర్, సీతారామ, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థలను సమన్వయం చేసి గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నెలా పనుల పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన నిధులు విడుదల చేసి ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు .

## ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందిస్తాం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ప్రారంభమైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సీతమ్మసాగర్ బ్యారేజ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ప్రత్యక్షంగా పరిశీలించి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుకు అవసరమైన ఎలక్ట్రికల్, మెకానికల్ తదితర పనుల కోసం సుమారు రూ.1,000 కోట్లకు పైగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలిసిపోకుండా పంపింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి నీటి వినియోగాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన అన్ని పనులను వేగవంతం చేస్తున్నామని, అవసరమైన చోట అదనపు నిధులు కూడా విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని అన్నారు . జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రాజెక్టు పనుల ప్రస్తుత పురోగతి, భూసేకరణ, పునరావాసం, విద్యుత్ అనుసంధానం, అనుబంధ మౌలిక సదుపాయాల కల్పన, శాఖల మధ్య సమన్వయంపై మంత్రులకు వివరించారు. ప్రాజెక్టు పనులకు అవసరమైన పరిపాలనా అనుమతులు, భూ సంబంధిత అంశాలను వేగవంతంగా పరిష్కరిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై జిల్లా స్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, శాఖల సమన్వయంతో పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు వివరించారు.

అనంతరం మంత్రులు మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, నీటిపారుదల శాఖ అధికారులు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### పాల్వంచ పట్టణాన్ని అన్ని రంగాల్లో

# సమగ్రంగా అభివృద్ధి చేస్తాం

- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందస్తు ప్రణాళికతో ముందడుగు
- మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం
- రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి
- నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తా
- రూ.1.73 కోట్లతో 10 రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు



**పాల్వంచ విశాల భారతి:**

పాల్వంచ పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ పట్టణంలో బుధవారం రూ.1.73 కోట్లతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శంకుస్థాపనల సభల్లో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 31, 33, 34, 36, 38, 42, 45 డివిజన్లలో ఈ నిధులతో మొత్తం 10 అభివృద్ధి, నిర్మాణ పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు వివరించారు. ప్రజలకు అత్యంత అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, అందులో భాగంగానే ఈ నిధులను మంజూరు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. పట్టణంలో మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరిచేందుకు డ్రైన్ల నిర్మాణంతో పాటు, రవాణా సౌకర్యాల మెరుగుదలకు సిమెంట్ రోడ్లను నిర్మిస్తామన్నారు. ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా ఈ పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపక్షం నిలిచే ఎమ్మెల్యేగా నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని, పాల్వంచ పట్టణ రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పొరేషన్ కమిషనర్ కె సుజాత, తహసిల్దార్ దారా ప్రసాద్, ఎలక్ట్రికల్ ఏ డి ఈ అబ్దుల్ రెహమాన్, డిప్యూటీ కమిషనర్ విజయానంద్, టౌన్ ఎస్సై తోట నాగరాజు, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, నామ కీర్తి, నూనావత్ శ్యామల, గొర్లె అన్నపూర్ణ, సింధు తపస్వి, సుగుణ, నరేష్, మధుచంద్, విజయలక్ష్మి, సీపీఐ నాయకులు శనగారపు శ్రీనివాసరావు, గౌతమి కృష్ణ, శేఖర్ బాబు, గిరి, నాగమణి, రెహమాన్, ఆలపాటి ప్రసాద్, కరీం, కాకటి రవీందర్, దినేష్, నరేష్, నవీన్, అంజాద్, రామాచారి, బట్టు హరి, చరప శ్రీను, లక్ష్మీ, రాజేశ్వరరావు, జిలానీ, భీమనాయక్, ఆది నారాయణ, అశోక్, వివిధ శాఖల డిఇలు, ఏఈలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మోస్ట్ వాంటెడ్ 'ఫౌజీ'

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'ఫౌజీ' విడుదల తేదీ ఖరారైంది. ఈ సినిమాను డిసెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు గురువారం మేకర్స్ ప్రకటించారు. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ పీరియాడిక్ డ్రామాలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. 1940 దశకం నాటి స్వాతంత్ర్య సంగ్రామం, రెండో ప్రపంచయుద్ధం తాలూకు సంఘటనల నేపథ్యంలో అల్లుకున్న కల్పిత కథ ఇదని సమాచారం. రిలీజ్ డేట్ పోస్టర్‌లో ప్రభాస్ కదనరంగంలో క్షతగాత్రుడై రక్తమోడుతున్న దుస్తుల్లో కనిపిస్తున్నారు. బందూక్ చేపట్టి దీర్ఘాలోచనలో ఉన్న ఆయన లుక్ సినిమాలోని భావోద్వేగాల్ని ప్రతిఫలిస్తున్నది. ఓ యోధుడి త్యాగం, ధీరత్వానికి ప్రతీకలా ఈ లుక్ కనిపిస్తున్నది. '1932 నుంచి మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు' అని రాసి ఉన్న స్టాంప్ కూడా కథపై ఆసక్తిని రేకెత్తిస్తున్నది. భారీ స్థాయిలో యాక్షన్ ఘట్టాలతో పాటు బలమైన భావోద్వేగాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. ఇమాన్వి, మిథున్‌చక్రవర్తి, అనుపమ్‌ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, నిర్మాణం: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, భూషణ్ కుమార్, రచన-దర్శకత్వం: హను రాఘవపూడి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.